



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 324, పేజీలు - 08

గురువారం, ఏప్రిల్ 17, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


# చెట్లు కొట్టేసే ముందు పర్మిషన్ తీసుకున్నారా.?

**- కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు**

**- సుప్రీం మార్గదర్శకాల ప్రకారం అనుమతి తీసుకున్నారా అని ప్రశ్న**

**- తదుపరి విచారణ మే 15వ తేదీకి వాయిదా**



న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో వివాదాస్పదంగా మారిన కంచ గచ్చిబౌలి భూములపై రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి నిరాశ ఎదురయింది. కేంద్ర సాధికార కమిటీ దాఖలు చేసిన నివేదికకు ప్రతిస్పందనగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగు వారాల సమయం ఇచ్చింది. అవి ప్రభుత్వ భూములు అని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఏ సంబంధం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఇదివరకే కౌంటర్ దాఖలు చేసింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం మరోసారి విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు స్టేటస్ కో కొనసాగించాలని తీర్పు ఇచ్చింది. ఈ పిటిషన్ పై తదుపరి విచారణ మే 15వ తేదీకి వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూములపై విచారణ సందర్భంగా జడ్జి జస్టిస్ బీఆర్ గవాయ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను సమర్థించుకోవడానికి ప్రయత్నించడం కంటే పునరుద్ధరణ ప్రణాళికను చేస్తే ప్రయోజనం చేకూరుతుందని ధర్మాసనం నొక్కి చెప్పింది. సరైన, ఆమోదయోగ్యమైన ప్రణాళికను సమర్పించడంలో విఫలమైతే కొంతమంది అధికారులు తాత్కాలికంగా జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని హెచ్చరిస్తూ కోర్టు తన వైఖరిని స్పష్టం చేసింది. ?

బుల్డోజర్లను రంగంలోకి దింపి సుమారు 100 ఎకరాల భూమిలో చెట్లను తొలగించడం ముఖ్యమైన ఆందోళన అని ధర్మాసనం స్పష్టం చేసింది.

### సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ పాటించకపోతే జైలు తప్పదు..

1996లో సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం చెట్టు కొట్టేసే ముందు పర్మిషన్ తీసుకున్నారా లేదా అని బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. అనుమతులు తీసుకున్నాకే ఆ భూముల్లో జామాయిల్ చెట్లు, కంప, పొదలను తొలగింపు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు లాయర్ అభిషేక్ మనుసింఘ్వీ కోర్టుకు తెలిపారు. రాష్ట్రంలో వాల్టా చట్టం అమల్లో ఉందని, ప్రభుత్వం దాని ప్రకారం చర్యలు తీసుకుందని అమికస్ క్యూరీ చెప్పారు. ఒకవేళ పర్మిషన్ లేకుండా చెట్లు తొలగించినట్లు అయితే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా కొందరు అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుందని గవాయ్ హెచ్చరించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కంచ గచ్చిబౌలి భూములను రూ.10 వేల కోట్లకు మార్టిగేజ్ చేశారని కేంద్ర సాధికార కమిటీ నివేదికలో చెప్పినట్లు అమికస్ క్యూరీ సుప్రీం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఆ భూములను ప్రభుత్వం అమ్ముతుందా, మార్టిగేజ్ చేస్తున్నారా అనేది తమకు అనవసరమని ధర్మాసనం చెప్పింది. ఆ వందల ఎకరాలలో చెట్లు కొట్టివేయడానికి ముందు పర్మిషన్ తీసుకున్నారా లేదా అనేది అసలు విషయమని

2లో..

## భారత తదుపరి చీఫ్ జస్టిస్‌గా బీఆర్ గవాయ్

***- సిఫారసు చేసిన కొలీజియం***



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ ను కొలీజియం సిఫారసు చేసింది. ప్రస్తుత చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా మే 13న పదవీ విరమణ చేస్తారు. మే 14 నుంచి ఆయన చీఫ్ జస్టిస్ గా వ్యవహరిస్తారు. ఆయన పదవి కాలం నవంబర్ 24, 2025 వరకు ఉంటుంది. కేంద్రం సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసను లాంఛనంగానే భావిస్తుంది.

2లో..

## హైదరాబాద్‌లో అడుగంటిన భూగర్భ జలాలు

**- వాటర్ ట్యాంకర్లే దిక్కు**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) విశ్వనగరంగా ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ లో నీటి కష్టాలు మొదలయ్యాయి. చాలా చోట్ల భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. జనవరి నుంచి మార్చి నెలాఖరుకే గ్రేటర్ లో భూగర్భ జలాలు 25 మీటర్ల కంటే ఎక్కువ లోతుకు చేరాయి. మే చివరి నాటికి ప్రమాదకర స్థాయిలో నీట

2లో..

## సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**- నెంబర్ 1 విలన్ రేవంత్ అని ట్వీట్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ కంచ గచ్చిబౌలిలోని అటవీ భూమిని పునరుద్ధరించాలని సుప్రీంకోర్టు ఆదేశించిందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చీఫ్ వైల్డ్ లైఫ్ సంరక్షుడ్ని హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని మిగిలిన ప్రాంతాలలో పర్యావరణం, దాని సంరక్షణ బాధ్యత చూసుకునేలా సూచించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం ధర్మాసనం ఆదేశించినట్లు కేటీఆర్ ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.

### కొందరు జైలుకు వెళ్లే అవకాశం ఉందన్న ధర్మాసనం

400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టు నేడు మరోసారి తెలంగాణ ప్రభుత్వానికి నిరాశే ఎదురైంది. తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు ఆ భూములలో ఎలాంటి చర్యలు చేపట్టరాదని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ విషయంలో తప్పులు జరిగినట్లు గుర్తిస్తే మాత్రం సీఎస్ సహా కొందరు అధికారులు జైలుపాలవుతారని జస్టిస్ బీఆర్ గవాయ్ హెచ్చరించారు. కేంద్ర సాధికార కమిటీ నివేదికపై కౌంటర్ దాఖలు చేసేందుకు నాలుగు వారాలు రాష్ట్ర ప్రభుత్వానికి గడువిచ్చింది. దీనిపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ స్పందించారు. అటవీ భూములను పరిరక్షించేందుకు

2లో..

## తెలంగాణలో ఎకోరేస్ ఎనర్జీ సంస్థ పెట్టుబడులు

**- గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా 27వేల కోట్ల ఎంవోయూలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీ రెడ్కో)తో ఎకోరేస్ ఎనర్జీ, జీపీఆర్ఎస్ ఆర్య సంస్థలు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో ప్రభుత్వ అధికారులు, సంస్థల ప్రతినిధులు ఎంవోయూలపై సంతకాలు చేశారు. రూ.27 వేల కోట్లతో 5,600 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ఎకోరేస్ ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. రూ.2వేల కోట్లతో 15 జిల్లాల్లో బయోగ్యాస్ ప్రాజెక్టులకు జీపీఆర్ఎస్ ఆర్య ఒప్పందం చేసుకుంది. అంతకుముందు

2లో..

## రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవండి

- ఆర్థిక సంఘానికి చంద్రబాబు ప్రజెంటేషన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వం 10 నెలలుగా తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానాల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించామని సీఎం అన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని దృఢమైన నిర్ణయాలతో, ఉత్తమ పాలసీలతో పాలన సాగిస్తూ సమస్యలను అధిగమిస్తున్నామని సీఎం అన్నారు. రాజధాని లేకపోవడం వల్ల రెవెన్యూ జనరేషన్‌కు అనేక సమస్యలు ఉన్నాయని సీఎం వివరించారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఫైనాన్స్ కమిషన్‌కు ప్రజెంటేషన్ ఇచ్చారు.

### గత ప్రభుత్వంలో ఐదేళ్లూ తీవ్ర నష్టం

2019 తరువాత నాటి ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా రాష్ట్ర ప్రజలకు, ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టాన్ని సీఎం వివరించారు. గత 10 నెలల కాలంలో చేపట్టిన కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు ప్రజెంటేషన్ ద్వారా సీఎం వివరించారు. పనగారియా నీతి ఆయోగ్‌లో పని చేసిన సమయంలోనే పోలవరం ప్రాజెక్టును రాష్ట్రానికి అప్పగించారు. దేశంలో ఉన్న ఇతర జాతీయ ప్రాజెక్టుల పురోగతి మందగించడంతో పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలంటే రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాలని సిఫారసు చేశారు. వచ్చే పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి మీరు కూడా రావాలని కోరుతున్నాను" అని సీఎం అన్నారు. అప్పుల కోసం గత ప్రభుత్వం తహసీల్దార్ ఆఫీస్ లు కూడా తాకట్టు పెట్టింది. 25 ఏళ్లకు మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టింది. ఇలాంటి సమస్యల నుంచి బయటకు వచ్చి రాష్ట్రాన్ని

2లో..

## క్యాష్ ఆన్ వీల్స్

**- రైల్లో ఏటీఎం సేవలు**



**ముంబై (ప్రశ్న న్యూస్)** ముంబై నుంచి మన్మాడ్ వెళ్లే పంచవటి ఎక్స్‌ప్రెస్ రైలులో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తన ఏటీఎంను అమర్చింది. భారతీయ రైల్వే చరిత్రలో ఇలా రైలులో ఏటీఎం ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి. ఏసీ చైర్ కార్ కోచ్ చివరలో సాధారణంగా ఉండే ప్యాంట్రీ (చిన్న గది)లో ఈ ఏటీఎంను ఏర్పాటు చేశారు. దీనికి ప్రత్యేకమైన షటర్‌ను అమర్చారు. ఇప్పటికే దాని ట్రయల్ రన్ విజయవంతమైందని రైల్వే అధికారులు తెలిపారు. దీంతో భారతదేశంలో తొలిసారిగా ఏటీఎం సేవలు కలిగిన ట్రైన్‌గా పంచవటి ఎక్స్‌ప్రెస్ నిలిచింది. ఇక ఈ ఏటీఎం రైలు కదులుతున్నప్పుడు కూడా ప్రయాణీకులు నగదు విత్ డ్రా కు వీలు కల్పిస్తుంది. దీనిని భారతీయ రైల్వేల ఇన్నోవేటివ్ అండ్ నాన్-ఫేర్ రెవెన్యూ ఐడియాస్ స్కీమ్ లో భాగంగా ప్రవేశపెట్టారు. భారత రైల్వేల భూసావల్ విభాగం, బ్యాంక్ ఆఫ్

2లో..

## అమరావతిలో 5 భారీ టవర్లు

**- రూ.4,668 కోట్లతో 5 టవర్ల నిర్మాణం**

**- టెండర్లు పిలిచిన సీఆర్‌డీఏ**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెరిగింది. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామంటున్న టీడీపీ కూటమి ప్రభుత్వం ఆ దిశగా అడుగుల వేస్తోంది. ఇప్పటికే అమరావతిలో నిర్మాణ పనులు మొదలయ్యాయి. మే 2వ తేదీన అధికారికంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి రీలాంఛింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. మరోవైపు అమరావతి

2లో..

## స్మితా సబర్వాల్‌కు పోలీసుల నోటీసులు

**- ఏఐ చిత్రాన్ని ఆమె షేర్ చేశారంటూ నోటీసులు**

**- బీఎన్ఎస్ఎస్ 179 సెక్షన్ కింద నోటీసులు**

**- మార్చి 31న చిత్రాన్ని రీట్వీట్ చేసిన స్మితా సబర్వాల్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సీనియర్ ఐఏఎస్, రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్ చిక్కుల్లో పడ్డారు ఏఐ ఆధారిత గిబ్లీ ఫోటో ఆమెకు కొత్త తలనొప్పిని తెచ్చిపెట్టింది. గిబ్లీ ఫోటోను ఆమె ట్విట్టర్ ఎక్స్‌లో రీట్వీట్ చేయగా.. తెలంగాణ పోలీసులు ఆమెకు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల వివాదంలో ఫేక్ ప్రచారం చేశారంటూ ఆమెకు నోటీసులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే.. గత కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం జరుగుతున్న సంగతి తెలిసిందే. దాదాపు 400

2లో..

## ఆ ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో ఎందుకు చేరారో తెలియడం లేదు

**- ప్రజలకు ఏదైనా చేయాలనే చిత్తశుద్ధి ఉంటే పార్టీ మారకపోయేవారన్న కవిత**

**- ఎమ్మెల్యేల పనితీరుపై ర్యాంకులు ఇస్తే సంజయ్‌కి 108వ ర్యాంకు వచ్చిందన్న కవిత**

**- ఓసారి ముఖ్యమంత్రి, మరోసారి ధర్మపురి అరవింద్‌తో కనిపిస్తున్నారని విమర్శ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆశ్చర్యం కలిగించిందని, ఆయన ఎందుకు ఆ నిర్ణయం తీసుకున్నారో అర్థం కావడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆయన డబ్బు కోసమే అధికార పార్టీ వైపు వెళ్లారని అందరూ అంటున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు ఏదైనా చేయాలనే చిత్తశుద్ధి ఉంటే ఆయన పార్టీ మారాల్సిన అవసరం ఉండేది కాదని అన్నారు. ఇటీవల ఎమ్మెల్యేల పనితీరుపై ర్యాంకులు

2లో..

## కాక రేపుతున్న మంత్రి పదవులు

***- కేబినెట్ బెర్త్ కోసం కర్చీఫ్ వేస్తున్న ఆశావహులు***



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేబినెట్ విస్తరణ తెలంగాణ కాంగ్రెస్‌లో కాక రేపుతోంది. మంత్రి పదవులపై లుకలుకలు మొదలయ్యాయి. మాకంటే మాకంటూ కేబినెట్ బెర్త్ కోసం కర్చీఫ్ వేస్తున్నారు ప్రముఖులంతా. ఉగాదికే జాబితా వస్తుందనుకుంటే అది కాస్తా ఆలస్యం అవుతుండటంతో రచ్చ రాజుకుంటోంది. ఆ ఉక్కబోత భరించలేక ఆశావహులు ఒక్కొక్కరిగా నోరు జారుతున్నారు. బహిరంగంగానే బయటపడుతున్నారు. ఇప్పటికే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాజీ మంత్రి జానారెడ్డిని టార్గెట్ చేయగా లేటెస్ట్‌గా ప్రేమ్ సాగర్ రావు ఓ కుటుంబాన్ని కార్నర్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్‌లో కలకలం రేపారు.మంత్రి పదవిని అడ్డుకుంటూ తన గొంతు కోసేందుకు ఓ కుటుంబం ప్రయత్నిస్తోందంటూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. గొంతు కోస్తే ఊరుకోబోనని కుటిల యత్నాలను తిప్పికొడతానని హెచ్చరించారు. పార్టీని కష్టకాలంలో కాపాడిన వారికి అవకాశాలు కల్పించాలని ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు అన్యాయం

2లో..

## చెట్లు కొట్టేసే ముందు పర్మిషన్ తీసుకున్నారా.?

బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం ఆ భూములపై స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశించింది. మే 15కు తదుపరి విచారణ వాయిదా వేస్తూ ఆ భూములలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టరాదని స్పష్టం చేసింది. 400 ఎకరాలు భూములకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇటీవల విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరపు వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం అవి అటవీ భూములా, అందులో జంతువులు ఉన్నాయా అనే ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించిన కోర్టు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఆ 400 ఎకరాల ఎలాంటి చర్యలు చేపట్టవద్దని ఆదేశించింది.

## భారత తదుపరి చీఫ్ జస్టిస్‌గా బీఆర్ గవాయ్

కనుక జస్టిస్ బీఆర్ గవాయ్ నెక్ట్స్ భారత ప్రధాన న్యాయమూర్తి అని అనుకోవచ్చు. జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు. ఆయన తండ్రి రామకృష్ణ గవాయ్ మాజీ రాజ్యసభ సభ్యుడు . మహారాష్ట్రలో ప్రముఖ రాజకీయ నాయకుడు కూడా. జస్టిస్ గవాయ్ నాగ్‌పూర్ యూనివర్శిటీలో న్యాయశాస్త్రంలో డిగ్రీ పొందారు. 1985లో బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌లో న్యాయవాదిగా తన కెరీర్‌ను ప్రారంభించారు. నాగ్‌పూర్ , ముంబైలో న్యాయవాదిగా పనిచేశారు, ప్రధానంగా రాజ్యాంగ, పరిపాలనా మరియు సివిల్ చట్టాలపై ఆయనకు మంచి పట్టు ఉంది. 2003లో బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 16 సంవత్సరాలకు పైగా హైకోర్టులో సేవలందించారు. నాగ్‌పూర్ మరియు ముంబై బెంచ్‌లలో పనిచేశారు. మే 24, 2019న భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సుప్రీంకోర్టులో ఆయన రాజ్యాంగ, క్రిమినల్, సామాజిక న్యాయం, మానవ హక్కులు, పర్యావరణ చట్టాలకు సంబంధించిన అనేక ముఖ్యమైన కేసుల్లో తీర్పులు ఇచ్చారు. జస్టిస్ గవాయ్ సీజేఐగా పదవీ కాలం ఆరు నెలలు (మే 14, 2025 నుంచి నవంబర్ 24, 2025 వరకు ఉంటుంది.ఆయన 65 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు పదవిలో ఉంటారు. జస్టిస్ గవాయ్ దళిత వర్గానికి చెందిన వారు. 2007లో జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన రెండవ దళిత న్యాయమూర్తిగా ఆయన చరిత్ర సృష్టించనున్నారు. జస్టిస్ గవాయ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతాల పట్ల అభిమానం కలిగిన న్యాయమూర్తి. ఆయన న్యాయపరమైన తీర్పుల్లో సామాజిక న్యాయం పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుందని న్యాయనిపుణులు చెబుతారు. సుప్రీంకోర్టులో ఆయన రాజ్యాంగ బెంచ్‌లలో ముఖ్యమైన సభ్యుడిగా ఉన్నారు. ఆయన తీర్పులు సామాజిక న్యాయం, మానవ హక్కులు, రాజ్యాంగ విలువలను బలోపేతం చేసే దిశగా ఉన్నాని నిపుణులు ప్రశంసిస్తారు.

## హైదరాబాద్‌లో అడుగంటిన భూగర్భ జలాలు

నిల్వలు మరింత పడిపోతాయని భూగర్భశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. వచ్చే నెలలో ఎండలు మరింత ముదిరే ప్రమాదం ఉన్నందున ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ ప్రజలు నిత్యం ఎన్నోరకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఓవైపు ట్రాఫిక్ రద్దీ, అకాల వర్షాలు, వరదలు అయితే తాజాగా నగర వాసులకు మరో కష్టం వచ్చి పడింది. హైదరాబాద్ నగరంలో భూ గర్భ జలాలు అడుగంటినట్లు అధికారులు చెబుతున్నారు. గతేడాది జనవరితో పోలిస్తే.. ఈ ఏడాది జనవరిలో చాలా వరకు భూగర్భ జలాలు అడుగంటినట్లు గుర్తించారు. కూకట్‌పల్లి ప్రాంతంలో అత్యధికంగా 25.9 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు వెళ్లినట్లు అధికారులు అంచనా వేశారు. మరోవైపు కూకట్‌పల్లి జోన్‌లో భారీ భవనాల నిర్మాణం వల్ల నీటి లభ్యత తగ్గిపోతుందని స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మే చివరినాటికి ఇక్కడ పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉండే అవకాశం ఉందని భూగర్భజల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అత్యధిక ప్రాంతాల్లో గత ఏడాదికంటే భూగర్భ జలాలు గణనీయంగా తగ్గినట్లు భూగర్భ జల అధికారుల సర్వేలో తేలింది. గ్రేటర్ పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డు వరకు 53 ప్రదేశాల్లో భూగర్భ జలాల వివరాలను తెలంగాణ ప్రభుత్వ భూగర్భజల వనరుల శాఖ విశ్లేషించింది. ఈ విశ్లేషణలో గతేడాది జనవరి కంటే ఈ ఏడాది జనవరిలో భూగర్భ జల మట్టాలు 1.33 మీటర్లు తక్కువగా ఉన్నట్లు తేలింది. గ్రేటర్ హైదరాబాద్ నగర వ్యాప్తంగా 53 ప్రాంతాల్లో విశ్లేషించగా 33 ప్రాంతాల్లో భూగర్భ జలాలు తగ్గాయి. 2024 జనవరి కంటే జలాలు అడుగంటిపోగా మరో 20 ప్రాంతాల్లో మెరుగ్గా ఉన్నట్లు వెల్లడించారు. 2024 డిసెంబరు, ఈ ఏడాది జనవరి చివరి నాటికి హైదరాబాద్ నగరంలో 0.58 మీటర్ల మేర భూగర్భ జలాలు తగ్గినట్లు గుర్తించారు. మరోవైపు ఎర్రగడ్డ, యాప్రాల్, ఫతేనగర్, దూలపల్లి, శంబీపూర్, చెంగిచెర్ల, చాంద్రాయణగుట్ట, మేడిపల్లి, హస్మత్‌పేట, గుండ్ల పోచంపల్లి, ఉప్పల్, పటాన్‌చెరు, రామచంద్రాపురం, మేడిపల్లి, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్‌లో 10 మీటర్లు కంటే ఎక్కువ లోతున భూగర్భ జలాలు పడిపోయినట్లు తెలిపారు. ప్రతీ వేసవిలో బోర్లు ఎండిపోతుండటం వల్ల నీటి కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయని నగర ప్రజలు వాపోతున్నారు.

## రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవండి

నిలబెట్టేందుకు గట్టి సంకల్పంతో పనిచేస్తున్నాం. సంక్షేమ, అభివృద్ధి బ్యాలెన్స్ చేసుకుంటూ సుపరిపాలన అందిస్తున్నాం. ఇలాంటి సమయంలో ఈ రోజు మేం నిలబడేందుకు, ముందుకు వెళ్లేందుకు మీరు సాయం చేస్తే రేపు పుంజుకుని మాకున్న బలం ద్వారా అనూహ్య విజయాలు సాధిస్తాం అని ముఖ్యమంత్రి వివరించారు.

### ఏపీ వృద్ధికి అనుకూలతలు

అతిపెద్ద తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ తూర్పు దేశాలకు గేట్‌వేగా ఉంది. 3 పారిశ్రామిక కారిడార్లు, విశాఖ-చెన్నయ్, చెన్నయ్-బెంగళూరు, బెంగళూరు-హైదరాబాద్ కారిడార్లు ఉన్నాయి. 6 పోర్టులు, 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దేశ ఎగుమతుల్లో 5.8 శాతం రాష్ట్రం నుంచే అవుతున్నాయి. బ్లూ ఎకానమి, ఐటీ, నాలెడ్జ్ ఎకానమి, క్వాంటమ్ వ్యాలీ, డ్రోన్, ఐవోటీ, బ్లాక్ చెయిన్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో రాష్ట్రం ముందుంది. గ్రీన్ హైడ్రోజన్, సోలార్, అమోనియా ఇలా గ్రీన్ ఎనర్జీకి ఏపీ హబ్‌గా ఉంది. అటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నయ్ వంటి నగరాలు అమరావతికి చేరువలో ఉన్నాయి. ఈ నాలుగు నగరాలను కలుపుతూ దక్షిణ భారత దేశం మరింత అభివృద్ధి చెందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తే వికసిత్ భారత్ లక్ష్యంలో భాగం అవుతుందన్నారు. జీరో పావర్టీ లక్ష్యంగా సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను అత్యున్నత స్థానంలో ఉన్న 10 శాతం మంది సంపన్నులు ఆదుకేనే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. సమాజంలో అసమానతలు తొలిగేలా చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. జనాభా వృద్ధిపైనా దృష్టి సారించామని తెలిపారు.

### ఇవీ ఆంధ్రప్రదేశ్ అవసరాలు

పోలవరం-బనకచర్ల అనుసంధానం - తాగునీటి ప్రాజెక్టులు - 5 పర్యాటక హబ్‌లు(అమరావతి, విశాఖపట్నం, అరకు, తిరుపతి, రాజమహేంద్రవరం) ఐఐటీ తిరుపతిలో ఇంక్యుబేషన్ సెంటర్, బుద్ధిస్ట్ సర్క్యూట్, అమరావతిలో జాతీయ మ్యూజియం, విశాఖపట్నంలో వరల్డ్ క్లాస్ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు నాలెడ్జ్ ఎకానమీలో భాగమైన క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు, స్కిల్ డెవలప్మెంట్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, 100 శాతం అక్షరాస్యత పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్ వేలు, రహదారులు అమరావతి, విశాఖపట్నం, తిరుపతి రీజనల్ గ్రోత్ సెంటర్లు ఈ ప్రాజెక్టులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి గ్రాంట్లు ఇచ్చేలా సిఫారసులు చేయాలని ఆర్థిక సంఘాన్ని ముఖ్యమంత్రి కోరారు.

### వాట్సప్ గవర్నెన్స్‌కు హ్యాట్సాఫ్

వివిధ అంశాలపై ఆర్థిక సంఘం తమ అభిప్రాయాలు చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ పై చైర్మన్ తో పాటు కమిషన్ సభ్యులు ప్రశంసలు తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళ్లారా అని సీఎంను పనగరియా అడిగారు. ఇంకా లేదని, వచ్చే నెలలో ప్రధానితో భేటీ సందర్భంగా ఆయనకు ఈ ప్రాజెక్ట్‌పై వివరిస్తామని సీఎం తెలిపారు. ప్రభుత్వ సేవలకు కార్యాలయాలకు వెళ్లే అవసరం లేకుండా ప్రతి ఒక్కరూ వాట్సాప్ ద్వారా సేవలు పొందే పరిస్థితి తీసుకువస్తున్నామని రానున్న రోజుల్లో 1000 సేవలు అందిస్తామని సీఎం ఈ సందర్భంగా చెప్పారు. ఒక ముఖ్యమంత్రి స్వయంగా ఆర్థిక అంశాలపై ప్రజెంటేషన్ ఇవ్వడం తమను ఎంతో ఆశ్చర్య పరిచిందని, వృద్ధి గణాంకాలపై ఇంత లోతుగా విశ్లేషించడం, కేంద్ర సాయం పొందేందుకు చేస్తున్న ప్రయత్నాలను పనగారియా ప్రశంసించారు. మరోవైపు 30 ఏళ్ల క్రితం తాను హైదరాబాద్ వెళ్లిన నాటికి, నేటికీ ఎంతో అభివృద్ధి చెందిందని ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ వల్లే సాధ్యమైందని ఆర్థిక సంఘం సభ్యురాలు అన్నెజార్జ్ మాథ్యూ అన్నారు. అమరావతి కూడా అదే స్థాయిలో చంద్రబాబు అభివృద్ధి చేస్తారనే నమ్మకం ఉందన్నారు.

## క్యాష్ ఆన్ వీల్స్

మహారాష్ట్ర భాగస్వామ్యంతో ఈ అద్భుతమైన సౌకర్యం సాధ్యమైంది. "ఫలితాలు బాగున్నాయి. ప్రజలు ఇప్పుడు ప్రయాణించేటప్పుడు నగదు విత్‌డ్రా చేసుకోవచ్చు. ఏటీఎం పనితీరును మేము పర్యవేక్షిస్తూనే ఉంటాము" అని భూసావల్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఇతి పాండే అన్నారు. ఇక ఈ ఏటీఎం ఏసీ కోచ్‌లో ఉంచబడినప్పటికీ, పంచవటి ఎక్స్‌ప్రెస్‌లోని 22 కోచ్‌ల ప్రయాణికులు వెస్టిబ్యూల్స్ ద్వారా అనుసంధానించబడి ఉండటం వలన దీనిని యాక్సెస్ చేయవచ్చని ఆమె తెలిపారు. నగదు విత్ డ్రా తో పాటు ప్రయాణీకులు చెక్ బుక్‌లను ఆర్డర్ చేయడానికి, బ్యాంక్ ఖాతా స్టేట్‌మెంట్‌లను తీసుకోవడానికి కూడా దీన్ని ఉపయోగించవచ్చని ఇతి పాండే పేర్కొన్నారు. కాగా, ఏటీఎం భద్రత కోసం దానిలో ప్రత్యేక షట్టర్ వ్యవస్థ అమర్చబడింది. అలాగే 24 గంటలూ సీసీటీవీ కెమెరాలు పర్యవేక్షిస్తాయి. ప్రయాణికులలో ఈ సేవ ప్రజాదరణ పొందితే మరిన్ని రైళ్లకు విస్తరించే అవకాశం ఉందని రైల్వే అధికారులు తెలిపారు.

### తెలంగాణలో ఎకోరేస్

## ఎనర్జీ సంస్థ పెట్టుబడులు

బ్యాంకర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని సాధారణ సంక్షేమ పథకంగా చూడొద్దని బ్యాంకర్లను కోరారు. మానవీయ దృష్టితో రూపొందించిన ఈ పథకానికి సహకరించాలన్నారు. రాజీవ్ యువ వికాసం రాష్ట్రంలో గేమ్ ఛేంజర్‌గా నిలిచిపోతుందన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను బీఆర్ఎస్ పార్టీ హృదయపూర్వకంగా స్వాగతిస్తుంది. పర్యావరణం నాశనం చేసే తప్పిదాల నుంచి ఎవరూ తప్పించుకోలేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పుడైనా జ్ఞానం రావాలని ఆశిస్తున్నాం. కంచ గచ్చిబౌలి భూములపై తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టుకు పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఇకనైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమను మూర?ంగా సమర్థించుకోవద్దని, తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలన్న సూచనలను పాటించాలని ఆశిద్దాం. హైదరాబాద్‌లో 400 ఎకరాల అటవీ భూమిని రక్షించడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన వారికి, కంచ గచ్చిబౌలిలోని వన్యప్రాణులు, మూగజీవాలను కాపాడాలని ప్రయత్నం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ముఖ్యంగా హైదరాబాద్ విశ్వవిద్యాలయం విద్యార్థులు, అధ్యాపకులకు కేటీఆర్ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతూ పోస్ట్ చేశారు.

### రాష్ట్రంలో నెంబర్ వన్ విలన్ రేవంత్ రెడ్డి

రేవంత్ రెడ్డి ద్వారా కంచ గచ్చిబౌలి భూమిని ఒక ప్రైవేట్ సంస్థకు తనఖా పెట్టడంలో ఆర్థిక మోసం జరిగే అవకాశం ఉందని కేంద్ర సాధికార కమిటీ సిఫార్సును సుప్రీంకోర్టు గుర్తించింది. ఆ భూముల విషయంలో భారీ ఆర్థిక మోసం జరిగిందనే బీఆర్ఎస్ పార్టీ వాదనను సుప్రీం తీర్పు ధృవీకరిస్తుంది. రూ. 10,000 కోట్ల కుంభకోణానికి సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. అటవీ భూమిని నాశనం చేయడం, వన్యప్రాణులకు గూడు లేకుండా చేసి రాష్ట్రంలో నంబర్ 1 విలన్ రేవంత్ అయ్యారని కేటీఆర్ ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. చసేవ్ హెచ్సీయూఫారెస్ట్, చఇండియాసుప్రీంకోర్టు అని ట్యాగ్ చేశారు.

## అమరావతిలో 5 భారీ టవర్లు

నిర్మాణంలో మరో కీలక అడుగు పడింది. అమరావతి నిర్మాణంలో కీలకమైన సచివాలయ టవర్ల నిర్మాణానికి టెండర్లు పిలిచారు. సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను ఆహ్వానిస్తోంది. సచివాలయంలో 4 టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయానికి ఒక టవర్ చొప్పున రూ. 4,668 కోట్లతో అమరావతిలో ఐదు టవర్లు నిర్మించనున్నారు. ఈ టవర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ టెండర్లను ఆహ్వానిస్తోంది.ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో 1, 2 టవర్ల నిర్మాణం కోసం రూ.1,897 కోట్లు, 3, 4 టవర్ల నిర్మాణం కోసం రూ.1,664 కోట్లతో సీఆర్డీఏ టెండర్లను ఆహ్వానించింది. అలాగే హెచ్‌వోడీ కార్యాలయం టవర్ నిర్మాణం కోసం రూ. 1,126 కోట్లతో మరో టెండరును పిలిచింది. మొత్తం 5 టవర్లకు రూ. 4,668 కోట్లు అంచనా వ్యయంగా నిర్ణయించారు. మే ఒకటో తేదీన ఈ టెక్నికల్ బిడ్లను సీఆర్డీఏ అధికారులు తెరవనున్నారు. హెచ్‌వోడీలకు సంబంధించిన టవర్‌లో మొత్తం 45 అంతస్థులు ఉండనున్నాయి. సచివాలయంలోని మిగతా నాలుగు టవర్లను 40 ఫ్లోర్లతో నిర్మించనున్నారు. ఈ టవర్లన్నీ కూడా డయాగ్రిడ్ స్ట్రక్చర్‌తో నిర్మించనున్నారు. అమరావతి రాజధాని నిర్మాణంలో సచివాలయ టవర్ల నిర్మాణం అత్యంత కీలకం కానుంది. మరోవైపు ఈ టవర్ల నిర్మాణాన్ని రెండున్నర నుంచి మూడేళ్లలో పూర్తి చేయాలని సీఆర్డీఏ స్పష్టం చేసింది. మరోవైపు అమరావతి నిర్మాణం కోసం రుణం ఇచ్చేందుకు ఇప్పటికే ప్రపంచ బ్యాంకు, ఏడీబీ, హడ్కో ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అలాగే జర్మనీకి సంబంధించిన కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ కూడా రుణం ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. అలాగే ఈ రుణాల నుంచి కేంద్రం ఇటీవల 4200 కోట్ల వరకూ విడుదల చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు మే నెల రెండో తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతి పర్యటనకు రానున్నారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సచివాలయం వెనుకవైపున మోదీ సభ కోసం విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాని సభలో అమరావతి త్రీడీ నమూనాను ప్రదర్శించేందుకు ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

### స్మితా సబర్వాల్‌కు

## పోలీసుల నోటీసులు

ఎకరాల్లో ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టాలని భావించగా.. అవి హెచ్‌సీయూ భూములని విద్యార్థులు ఆందోళన చేశారు. అది అటవీ భూమి అని అక్కడ అరుదైన వృక్ష సంపద, జంతువులు ఉన్నాయంటూ పర్యావరణవేత్తలు కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. దీంతో సుప్రీం కోర్టు కలుగజేసుకొని ఎటువంటి పనులు చేపట్టవద్దంటూ స్టేటస్ కో విధించింది.ఇక కంచ గచ్చిబౌలిలో బుల్డోజర్లతో విధ్వంసం సృష్టిస్తున్నారంటూ కొన్ని ఫోటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి.

అక్కడ పర్యావరణ విధ్వంసం, జంతుజాలం ఆవాసం కోల్పోయాయని నెటిజన్లు రకరకాల వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీనిపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ అయ్యింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కొందరు ఏఐ వీడియోలు, ఫోటో ద్వారా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని మండిపడింది. వీరి వెనక ప్రతిపక్ష పార్టీలకు చెందిన పెద్దలు ఉన్నారని ఆరోపించింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన వాటిలో చాలా వరకు ఫేక్, ఏఐ ఆధారిత ప్రచారమే ఉందని సర్కార్ వెల్లడించటంతో తాము చేసిన పోస్టులను కొందరు నెజిటన్లు తొలగించారు.

ఈ క్రమంలోనే కంచ గచ్చిబౌలి భూములపై తప్పుడు ప్రచారానికి పాల్పడ్డారంటూ కొన్ని యూట్యూబ్ చానళ్లు, న్యూస్ వెబ్ సైట్లతో పాటు పలువురు నెటిజన్లకు హైదరాబదాద్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో కంచ గచ్చిబౌలికి సంబంధించిన గిబ్లీ ఇమేజ్‌ను రీపోస్ట్ చేసిన స్మితా స్మితా సబర్వాల్‌కు సైతం తాజాగా నోటీసులు జారీ చేశారు.మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేసిన ఒక గిబ్లీ చిత్రాన్ని స్మితా సబర్వాల్ రీట్వీట్ చేశారు. ఆ చిత్రంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)లోని 'మష్రూమ్ రాక్' ముందు భారీ సంఖ్యలో బుల్డోజర్లు, వాటి ముందు గిబ్లీ శైలిలో నెమలి, జింక ఉన్నాయి. అయితే వైరల్ చిత్రం నకిలీదని పోలీసులు గుర్తించారు. దీంతో ఈ పోస్ట్‌ను రీట్వీట్ చేసినందుకు స్మితా సబర్వాల్‌కు బీఎన్ఎస్ఎస్ యాక్ట్ సెక్షన్ 179 కింద నోటీసులు జారీ చేసినట్లు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో మహ్మద్ హబీబుల్లా ఖాన్ తెలిపారు. అయితే ఈ నోటీసులపై ఆమె ఏవిధంగా స్పందిస్తారనేది ప్రస్తుతం ఉత్కంఠగా మారింది.

## ఆ ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో ఎందుకు చేరారో తెలియడం లేదు

ఇచ్చారని, 119 మంది ఎమ్మెల్యేల్లో సంజయ్‌కు 108వ ర్యాంకు వచ్చిందని ఆమె ఎద్దేవా చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే ఎంత గొప్పగా పని చేస్తున్నారో ఈ ర్యాంకును బట్టి తెలుస్తోందని అన్నారు. అసెంబ్లీలో ఆయన ప్రజా సమస్యలపై ఎప్పుడు మాట్లాడలేదని, ఒక్కసారైనా నోరు విప్పింది లేదని విమర్శించారు. ఎమ్మెల్యే సంజయ్ ఒకసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కనిపిస్తారని, మరోసారి బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్‌తో కలిసి కనిపిస్తారని, ఆయన అయోమయంలో ఉన్నట్లుగా ఉందని అన్నారు. ఆయన ఏ పార్టీలో ఉన్నప్పటికీ జగిత్యాలకు రావాల్సిన పథకాలు, నిధులు తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27వ తేదీన జరగనున్న బీఆర్ఎస్ మహాసభ కుంభ మేళా తరహాలో ఉంటుందని అన్నారు. ఈ సభకు లక్షలాది మంది తరలి వస్తారని, జగిత్యాల నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పుట్టి 25 ఏళ్లు కావడంతో ఈసారి సభకు ప్రత్యేకత ఉందని అన్నారు. ఈ రజతోత్సవ వేడుకలు కేవలం బీఆర్ఎస్ పార్టీకి సంబంధించినవి కావని, తెలంగాణ ప్రజల పండుగ అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు మనల్ని తెలుగోళ్లు అనేవారు తప్ప, తెలంగాణవాళ్లు అనే గుర్తింపు లేదని అన్నారు. తెలంగాణవాళ్లు అనే ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది కేసీఆర్ అని కవిత అన్నారు.

## జీఎస్టీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ధర్నా

**ఖమ్మం** ఖమ్మం నగరంలోని జీఎస్టీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన జరిగింది. , నేషనల్ హెరాల్డ్ స్కాం లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లు చేర్చటం పట్ల నిరసన తెలిపిన కాంగ్రెస్నేతలు నల్ల జెండాలతో నినాదాలు చేసారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాల్ల దుర్గా ప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, కార్పొరేటర్లు తదితరులు పాల్గోన్నారు.

## కాక రేపుతున్న మంత్రి పదవులు

చేయవద్దన్నారు. అన్ని పార్టీలు తిరిగి వచ్చిన వారు మంత్రి పదవి అడుగుతున్నారంటూ కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు. ప్రేమ్ సాగర్ రావు టార్గెట్ చేసింది ఎవరిననే చర్చ జరుగుతోంది తెలంగాణలో.రాజగోపాల్‌రెడ్డి గురించే ప్రేమ్‌సాగర్ అలా అన్నారని కొందరు అంటున్నా అది కరెక్ట్ కాదని తెలుస్తోంది. ఆయన మాట్లాడిరది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల గురించేనని చెబుతున్నారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామినే తన మంత్రి పదవికి చెక్ పెడుతున్నారనేది ప్రేమ్ సాగర్ వ్యాఖ్యల అంతరార్థం అంటున్నారు. వివేక్‌తో పాటు కుటుంబంలో ఆయన సోదరుడు వినోద్ కూడా ఎమ్మెల్యేగా ఉన్నారు. కొడుకు వంశీ ఎంపీగా కొనసాగుతున్నారు. వివేక్ గతంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి వెళ్లారు. ఆ తర్వాత బీజేపీకి మారారు. ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నారు. అందుకే ఆయన్ను టార్గెట్ చేస్తూ అన్ని పార్టీలు తిరిగి వచ్చిన వారు మంత్రి పదవి అడుగుతున్నారంటూ కామెంట్స్ చేశారు. ఉమ్మడి జిల్లా కోటాలో కేబినెట్ రేసులో ప్రేమ్ సాగర్‌కు వివేక్ నుంచి పోటీ ఉంది. ఆ ఫ్యామిలీ గుత్తాధిపత్యం కోసమే తన కేబినెట్ బెర్త్ కన్ఫామ్ కాకుండా అడ్డుకుంటున్నారనేది ప్రేమ్ సాగర్ రావు అక్కసుగా తెలుస్తోంది. పెద్దలు జానారెడ్డిని రాజగోపాల్‌రెడ్డి టార్గెట్ చేసిన మరుసటి రోజే ప్రేమ్ సాగర్ రావు సైతం బహిరంగ ఆరోపణలు చేయడం కాంగ్రెస్ పార్టీలో కాస్త కుదుపు వచ్చినట్లైంది. కేబినెట్ విస్తరణ లేట్ అవుతున్నా కొద్దీ ఇలాంటి పరిస్థితులే తలెత్తుతాయని అందుకే వీల్కెనంత తొందరగా ఆ పని పూర్తి చేయాలని అధిష్టానానికి మెసేజ్‌లు వెళ్తున్నాయట. నల్గొండలో రాజగోపాల్‌రెడ్డి బలమైన నాయకుడు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రేమ్ సాగర్ రావు తిరుగులేని నేత. వారికి మంత్రి పదవులు ఇవ్వడంపై పార్టీ పెద్దలెవరికీ అభ్యంతరం ఉండకపోవచ్చు. జానారెడ్డి ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఆయన కుమారుడు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన ఈయన్ను అడ్డుకోవడం అనేది టీ కప్పులో తుఫాను లాంటి వివాదమే తప్ప అంత పెద్దగా చూడాల్సిన అవసరం లేదని అంటున్నారు. ఆదిలాబాద్‌లో మాత్రం ప్రాబ్లమ్ కాస్త సీరియస్ గానే ఉన్నట్టుంది. ప్రేమ్ సాగర్ రావు ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాంగ్రెస్‌కు పెద్ద దిక్కుగా ఉన్నారు. ఆయన్ను సంతృప్తి పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఇంకా ఎవరికీ మంత్రి పదవి దక్కలేదు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, చెన్నూర్ఎమ్మెల్యే గడ్డం వివేకానంద, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌లు మంత్రి పదవుల రేసులో ఉన్నారు. ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు దాదాపు 14 సంవత్సరాలుగా పార్టీని అంటి పెట్టుకుని ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో అందరూ కాంగ్రెస్ పార్టీని వీడిపోయినా ఆయన మాత్రం పార్టీ కోసం ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో పార్టీ సజీవంగా ఉందంటే అది ప్రేంసాగర్‌రావు కృషి వల్లనే అని కాంగ్రెస్ క్యాడర్ భావిస్తారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 66వేలకుపైగా భారీ మెజార్టీతో విజయం సాధించారు. కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు ప్రధానంగా గడ్డం వివేక్ నుంచి పోటీ వస్తోంది. ఆయన ఎస్సీ నేత కావడంతో ప్లస్ గా మారింది. అయితే పలుమార్లు పార్టీ మారి వచ్చారు. ఖానాపూర్ నుంచి ఎమ్మెల్యేగా గెలచిన వెడ్మ బొజ్జు కూడా గిరిజన కోటాలో తనకు పదవి వరిస్తుందనే ఆశతో ఉన్నారు.సామాజిక సవిరీకరణాలతో తన సీనియార్టీని పార్టీకి చేసిన సేవలను గుర్తించకపోతే ఊరుకునేది లేదని ప్రేమ్ సాగర్ రావు బహిరంగంగానే చెబుతున్నారు. మరో వైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని అంటున్నారు. తనకు పదవి రాకుండా చేసేందుకు జానారెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తున్నారు. తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు అయిపోయిందని అనుకులోనేలోపే కొత్త కొత్త అడ్డంకులు వచ్చేశాయి. ఉగాది రోజున సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ ను కలవడంతో మూడో తేదీన మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని అందరూ మానసికంగా రెడీ అయిపోయారు. ఎవరెవరికి బెర్తులన్నదానిపై కాంగ్రెస్ లో చర్చోపచర్చలు జరిగాయి. కానీ ఆ మూడో తేదీ దాటి పది రోజులు అయినా హైకమాండ్ నుంచి ఎలాంటి సమాచారం రావడం లేదు. ఈ లోపు పార్టీ నేతుల ఎవరికి వారు తమకు పదవులు ఇవ్వాల్సిందేనన్న డిమాండ్లపై తెరపైకి వస్తున్నారు. ఒకరికి పదవి ఇచ్చి మరొకరికి ఇవ్వకపోతే అసంతృప్తి పెరిగి పుట్టి మునిగిపోతుందని అసలు మంత్రి వర్గ విస్తరణనే కాంగ్రెస్ హైకమాండ్ ఆలస్యం చేస్తోందన్న ప్రచారం జరుగుతోంది.

### 6వ ఆర్థిక సంఘం చైర్మన్

## డా.అరవింద్ పనగారియా బృందానికి

**- స్వాగతం పలికిన మంత్రి పయ్యావుల కేశవ్**



**విజయవాడ** ఆంధ్రప్రదేశ్లో రెండు రోజుల పర్యటన నిమిత్తం నగరానికి విచ్చేసిన 16వ ఆర్థిక సంఘం చైర్మన్ డాక్టర్ అరవింద్ పనగారియా కి గన్నవరం విమానాశ్రమంలో రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ సాదర స్వాగతం పలికారు. మన రాష్ట్రానికి విచ్చేసిన ఆర్థిక సంఘం బృందంలో చైర్మన్తో పాటు 16వ ఆర్థిక సంఘం సభ్యులు అన్నే జార్జ్ మ్యాథ్యూ, డాక్టర్ మనోజ్ పాండా ఉన్నారు.రాష్ట్రంలో రెండు రోజులపర్యటనలో భాగంగా తిరుపతి, విశాఖపట్నం నగరాల్లో జరిగే ప్రత్యేక సమావేశ కార్యక్రమాల్లో 16వ ఆర్థికసంఘంతో కలిసి రాష్ట్రప్రభుత్వం పలు ఆర్థిక అంశాలపై చర్చించనుంది. రాష్ట్ర పురోగతికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన సాయం వంటి కీలకమైన ఆర్థిక, ప్రణాళిక అంశాలపై రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ 16వ ఆర్థిక సంఘం ముఖ్య అధికారులకు వివరించనున్నారు. 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులకు స్వాగతం పలికిన వారిలో ఆర్థికమంత్రితోపాటు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్, సంబంధిత శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## ఈడీ కార్యాలయం ముందు విహెచ్ ధర్నా

**హైదరాబాద్** నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్ష పూరితంగా ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ మాజీ ఎంపీ వి హనుమంతరావు ఆధ్వర్యంలో బషీర్ బాగులోని ఈడీ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. దేశంలో పేద ప్రజలు రైతులు నిరుద్యోగుల గురించి పోరాడే వారిపై బిజెపి కక్షపూరితంగా కేసులు పెడుతోందని ఆరోపించారు. టిపిసిసి ఆధ్వర్యంలో గురువారం ఈడి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఇప్పటికే ప్రకటించి నప్పటికీ వీ హనుమంతరావు మాత్రం ఈడీ కార్యాలయానికి చేరుకుని ధర్నా నిర్వహించారు

## ట్రాక్టర్ బోల్తా..యువకుడి మృతి

**సిద్దిపేట** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పోతారం (జే) గ్రామంలో బుధవారం తెల్లవారుజామున విషాద ఘటన చోటుచేసుకుంది. ట్రాక్టర్ బోల్తాపడి లింగాల భాను అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్ ఇంజన్ మధ్యలో భాను శరీరం మొత్తం ఇరుక్కుపోయింది. తలభాగం మాత్రమే బయటకి కనబడడంతో జెసిబి సహాయంతో ట్రాక్టర్ ను పైకి లేపి భాను మృతదేహాన్ని బయటకు తీశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.



## మాంటీసోరీ స్కూలులో ఏబీవీపీ అందోళన

**- ఫర్నిచర్ ధ్వంసం**

**యాదాద్రి** భువనగిరి లోని "మాంటీసోరీ" స్కూల్ లో ఉద్రిక్తత నెలకొంది. స్కూల్ ఫీజు కట్టలేదని విద్యార్థులను పరీక్షకు ని యాజమాన్యం అనుమతించలేదు. స్కూల్ నిర్వాహకుల వైఖరిని నిరసిస్తూ ఏబీసీపీ విద్యార్థులు ఆందోళనకు దిగారు. స్కూల్ లో ఫర్నీచర్ ధ్వంసం చేసారు ఆందోళనకారులు.

# భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సులు: కలెక్టర్ సత్యప్రసాద్

**-20 మండలాల్లో అవగాహన సదస్సులు**

**-ఈ నెల 17 నుండి 29 వరకు -రైతులు, ప్రజల సందేహాల నివృత్తి**




**జగిత్యాల జిల్లా బ్యూరో(ప్రశ్న న్యూస్)** రైతుల భూ సమస్యలు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా ఎంతో అధ్యయనం చేసి తీసుకొచ్చిన భూభారతి చట్టాన్ని క్షేత్రస్థాయికి సమర్థంగా తీసుకెళ్లాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రతీ మండలంలో సదస్సు నిర్వహించి కలెక్టర్లు హాజరై రైతులు, ప్రజల సందేహాలను నివృత్తి చేయాలన్నారుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో నూతనంగా ధరణి పోర్టల్ స్థానం లో వచ్చిన భూ భారతి చట్ట%శీ% పైన అవగాహన సదస్సును, జగిత్యాల జిల్లాలోని 20 మండలాల్లో నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు.జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో 2025 ఏప్రిల్ 17 నుండి 2025 ఏప్రిల్ 29 వరకు భూ భారతి చట్ట%శీ% పైన అవగాహన సదస్సులు నిర్వహించబడును.ఈ అవగాన కార్యక్రమంకు ప్రజా ప్రతినిదులు, మండల రైతులు, అధికారులు హాజరు కావలని తెలిపారు.

## తల వెంట్రుకలు కల్తీ నెయ్యి తిరుమలలో కప్పిపుచ్చడానికే



శ్రీకాళహస్తి ( ప్రశ్న న్యూస్ )అబద్దాలతో వెంకన్నకు అగ్రహం తెప్పించకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కరుణాకర్ రెడ్డి రమ్మను తిరుమల కి కల్తీ నెయ్యి వ్యవహారాన్ని కప్పిపుచ్చడానికి గోవుల మృతి అంశాన్ని తెరమీదకు తీసుకొచ్చి తప్పుడు ప్రచారానికి వైసీపీ శ్రీకారం చుట్టిందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. టీటీడీ గోశాలలో గోమాతల మార్ఫింగ్ ఫోటోలతో రాజకీయాలు చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ప్రకటన విడుదల చేశారు. వైసీపీ హయాంలో కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ హెూదాలో ఉన్న సమయంలోనే తిరుమలలో తల వెంట్రుకలు కల్తీ నెయ్యి వ్యవహారం నడిచిందని తెలిపారు. ఈ వ్యవహారం వెలుగుచూడడంతో పెద్దదుమారం చెలరేగిందన్నారు. ప్రభుత్వం సిట్ ను నియమించగా విచారణలో ఆసక్తికర అంశాలు వెలుగులోకి రావడంతోపాటు పలువురిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. దీంతో కరుణాకర్ రెడ్డికి గుబులు పట్టుకుందన్నారు.ఈ కల్తీ నెయ్యి వ్యవహారంలో ఎక్కడ తమ లొసుగులు బయటకు వస్తాయనే భయం పట్టుకుని తిరుమల గోశాల అంశాన్ని తెరమీదకు తీసుకొచ్చి అబద్ధపు ప్రచారానికి శ్రీకారం చుట్టారని ఆరోపించారు. ఎంతో పవిత్ర పుణ్యక్షేత్రమైన టీటీడీ విషయంలో భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా కరుణాకర్ రెడ్డి అబద్ధపు ప్రచారాలతో రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని జగన్మోహన్ రెడ్డి కూడా దీంట్లో పాల్గొని ఉండాలని చెప్పారు. గత వైఎస్సార్సీపీ హయాంతో పోల్చుకుంటే ప్రస్తుతం తిరుమలలో అధునాతన సదుపాయాలు ఏర్పాటు చేశారన్నారు. తాను ఒక నాస్తికుడని ప్రకటించుకున్న భూమన కరుణాకర్రెడ్డి టీటీడీ చైర్మన్గా ఉన్నప్పుడు తిరుమలలో అనేక అవినీతి, అక్రమాలు, దోపిడీలు జరిగాయని ఆరోపించారు. అందులో వెంట్రుకలు కల్తీ నెయ్యి వ్యవహారం కూడా ఒకటుందన్నారు. ఈ కల్తీ నెయ్యి ఉపయోగించి భక్తులకు అపవిత్రమైన వెంకన్న లడ్డులను పంపిణీ చేసిన విషయాన్ని మరచిపోయినట్లు ఆయన ఉన్నారని విమర్శించారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పెంపు హర్షనీయం: వినోద్ ముదిరాజ్



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ యువ వికాసం ద్వారా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ప్రభుత్వం ద్వారా స్వయం ఉపాధి అవకాశాన్ని కల్పించాలన్న ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టాలని ఏప్రిల్ 14 తో గడువు ముగిసిన నేపథ్యంలో,ఆన్లైన్ సేవలు సాంకేతిక సమస్యలు తలెత్తడంతో గడువును మరో పది రోజులు ఈ నెల 24 వరకు గడువును పొడిగించారని నేషనల్ యూత్ కాంగ్రెస్ మాజీ కోఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్ తెలిపారు. నాలుగు లక్షల వరకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని, స్వయం ఉపాధి ఆర్థిక సహాయం పొందిన వారికి కనీసం 60 నుంచి 80 శాతం సబ్సిడీ అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి యువత పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీ గా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రవణ్

**శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



ఉప్పల్( ప్రశ్న న్యూస్) ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన డా: దాసోజు శ్రవణ్ కుమార్ ఎమ్మెల్సీగా శాసన మండలిలో ప్రమాణ స్వీకారం చేశారు.ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు,మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు దాసోజు శ్రావణ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ లు ప్రజలకు నిజాలు తెలిపే వేదికలు కావాలి

- ఏ.ఐ. పట్ల జర్నలిస్టులు జాగ్రత్తగా ఉండాలి
- తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ : శ్రీనివాస్ రెడ్డి
- నా గెలువులో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకం
- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్
- జర్నలిస్టులకు అండగా రాష్ట్ర కమిటీ
- ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు : విరాహత్ అలీ
- ఘనంగా వేములవాడ ప్రెస్ క్లబ్ సమావేశ మందిరం ప్రారంభం







వేములవాడ,(ప్రశ్న న్యూస్) జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ లు ప్రజలకు నిజాలను తెలిపే వేదికలుగా మారాలని, సమస్య ఉందని ప్రెస్ క్లబ్ కు వచ్చే ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా ప్రెస్ క్లబ్ లు పని చేయాలని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి సూచించారు.వేములవాడ ప్రెస్ క్లబ్ ఆవరణలో నూతనంగా నిర్మించిన సమావేశ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రభుత్వ విప్,స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, ఐ.జె.యు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీలతో కలిసి భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇదే వేదికగా 1989లో జర్నలిస్టులు తరగతులు నిర్వహించడం జరిగిందని,ఈ భవనం కరీంనగర్ భవనం కన్నా బాగుందని,ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొదటి ప్రెస్ క్లబ్ గోదావరిఖనిలో ప్రారంభమైతే తర్వాత స్వంత భవనం కరీంనగర్ లో నిర్మించుకున్నామని, ప్రెస్ క్లబ్ లు ప్రజల సమస్యలు వినడానికి,ప్రజలకు నిజాలు తెలిపే కేంద్రాలు కావాలని,ఈ కేంద్రాలు వృత్తి నైపుణ్యాలను, అవకాశాలను సృష్టించాలని పిలుపునిచ్చారు. గతంలో కంటే కమ్యూనికేషన్ వ్యవస్థ చాలా పెరిగిందని, 30 ఏండ్లుగా ప్రింట్,ఎలక్ట్రానిక్ మెయిన్ స్ట్రీమ్ మీడియా మొదలుకొని ఈనాడు సోషల్ మీడియా విప్లవం వరకు వచ్చిందని,అయినప్పటికీ సోషల్ మీడియాను వ్యతిరేకించాల్సిన పని లేదని స్పష్టం చేశారు. ఈనాడు మెయిన్ స్ట్రీమ్ మీడియాకు జబ్బులు అంటుకున్న విషయాన్ని ప్రజలు చర్చించుకుంటున్నారని, సమాచార వ్యవస్థ ప్రజలకు సమాచారాన్ని,వాస్తవాలను అందించాలని కోరారు.ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో నీతి,నియమాలకు అనుగుణంగా పనిచేసే వ్యవస్థ ఉంటుందని వృత్తి అనుభవం ఉన్న వారు పని చేస్తూ గేటు కీపర్ వ్యవస్థలాగా వార్తలు అవసరమా లేదా అనే నిర్ధారణ చేసే వ్యవస్థ ఉందని, కానీ సోషల్ మీడియాకు గేట్ కీపర్ వ్యవస్థ లేదని అన్నారు. ఎవరైనా భావ ప్రకటన స్వేచ్ఛకు లోబడి,వృత్తి ధర్మానికి న్యాయం చేస్తున్నామా లేదా అని ఆలోచించి పని చేయాలని, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు కక్ష్య కట్టి రాస్తున్న విషయాలను తట్టి చెప్పే అవకాశం ఉందని,ఎవరైనా కక్షపూరితంగా వార్తలు రాస్తే పత్రికలకు అడ్వర్టైజ్మెంట్ లను నిలుపుదల చేసి, రిజిస్ట్రేషన్ రద్దు చేసి,శిక్షించే అవకాశం ఉంటుందన్నారు.టీవీ ఛానెళ్లకు రూ. 1లక్షా నుండి రూ .5 లక్షల వరకు జరిమానా వేసే అవకాశం ఉందని,కానీ సోషల్ మీడియాకు ఏ నియంత్రణ ఉందో చెప్పాలని, సోషల్ మీడియాలో వస్తున్నా వార్తలను చూసి ఏమి మీడియా, ఏమి వార్తలు అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా చాలదు అన్నట్లు ఇప్పుడు పెద్ద విప్లవం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏ.ఐ) వచ్చిందని, అక్కడ ఏమి జరగకపోయినా జరిగినట్లు,ఇక్కడ ఎవరు ఉన్నా లేకున్నా ఇదే వేదిక నుండి మాట్లాడినట్లు చూపిస్తుందని, ఏ.ఐ నుండి ప్రజలను రక్షించడం ఒక ఎత్తయితే జర్నలిస్టులుగా మనం వాస్తవాలను తెలుసుకోకపోతే ఇబ్బందులు తప్పవని, మనం కూడా విషయాన్ని తెలుసుకోకుండా సోషల్ మీడియాలో వస్తున్న విషయాలను ఫార్వర్డ్ చేస్తున్నామని అలా అయితే మన మీద కూడా కేసులు తప్పవని, మనం నిందితులమ వుతామని, ఏ.ఐ తో జర్నలిస్టులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. వర్కింగ్ జర్నలిస్టులకు నైపుణ్యాలను ఇవ్వడానికి ప్రెస్ క్లబ్ లు కృషి చేయాలని, సోషల్ మీడియాలో వస్తున్న విషయాలను ఫ్యాక్ట్ చెక్ ఎలా చేయాలో నేర్పించేందుకు ప్రెస్ అకాడమీ సిద్ధంగా ఉందని, అవసరమైతే పాక్ట్ చెక్ కొరకు వేములవాడలో రెండు రోజుల పాటు శిక్షణ ఇవ్వడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ**

తన గెలుపులో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, తన రాజకీయ ప్రస్థానం మొదలైనప్పటి నుండి నేటి వరకు వారి సలహాలు సూచనలు పాటిస్తూ ముందుకు వెళ్తున్నానని, రాబోయే రోజుల్లోనూ జర్నలిస్టులకు అన్ని రకాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

**- ఐ.జే.యు రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ మాట్లాడుతూ**

తెలంగాణ రాష్ట్రంలోనే వేములవాడ ప్రెస్ క్లబ్ కు మంచి గుర్తింపు ఉందని,ఈ క్లబ్ అభివృద్ధికి ఎలాంటి సహకారం కావాలన్నా రాష్ట్ర కమిటీ అందించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఇదిలా ఉండగా కార్యక్రమంలో పాల్గొనేందుకు వేములవాడకు చేరుకున్న ప్రెస్ అకాడమీ చైర్మన్ ముందుగా శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమం అనంతరం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ను సందర్శించి నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# దేశ వనరులను యథేచ్ఛగా దోచుకుంటున్న సంపన్నుల ఆస్తులను జాతీయం చేయాలి

**- యువతను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంతరం ఉద్యమించాలి**

**- లెనిన్ బాబు, ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దేశంలోని వనరులను యధేచ్ఛగా దోచుకుంటున్న సంపన్నులు ముకేష్ అంబానీ, ఆదానీ ఇతర బడా వ్యాపారస్తుల ఆస్తులను జాతీయం చేయాలని,యువతను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంతరం ఉద్యమించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ కార్యదర్శి లెనిన్ బాబు పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర కన్వెన్షన్ హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి లెనిన్ బాబు మాట్లాడుతూ కార్పొరేట్ సంపన్నులు దేశాన్ని అన్ని రకాలుగా దోచుకుని తమ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకుంటున్నారని, కానీ దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి లో మాత్రం వారి పాత్ర సూన్యమని వారు ఆరోపించారు. ఆర్థిక స్థిరత్వం అంటే దేశ అభివృద్ధి అని, కానీ కార్పొరేట్ శక్తుల నినాదం మాత్రం తమ వ్యాపార సామ్రాజ్యాల ఎదుగుదలే ప్రధాన ధ్యేయమని వారు ఉద్ఘాటించారు. కార్పొరేట్ శక్తుల విధానాల కారణంగా ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి బహుళజాతి కంపెనీలకు రెడ్ కార్పెట్ వేసిన పాలకుల తీరు సిగ్గుచేటని, దీని మూలంగానే భారతదేశ యువతకు ఉపాధి అవకాశాలు దక్కడం లేదని వారు వాపోయారు.దేశంలో రోజురోజుకూ నిరుద్యోగం పెరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తంచేశారు. 2023లో కార్పొరేట్ పన్ను 30 నుండి 22 శాతానికి తగ్గించారు. సంపద పన్ను తగ్గింపు వల్ల 950 కోట్ల రూపాయలు, కార్పొరేట్ పన్ను తగ్గింపుతో లక్ష కోట్ల రూపాయల రెవిన్యూ లోటు 2023లో కలిగిందన్నారు. మొదటసారిగా కార్పొరేట్ పన్ను చెల్లింపులు ఆదాయం పన్ను కంటే తగ్గిపోయాయని, దీని ఫలితంగా పారిశ్రామికవేత్తలు, అత్యంత ధనికుల లాభాలు గత మూడు సంవత్సరాల్లో 57 శాతం పెరిగినవని వారు ఉద్ఘాటించారు. దేశంలో ధనికులు రోజుకు రూ.2,200 కోట్లు వెనకేసుకుంటున్నారని వారు తెలిపారు. కానీ, సామాన్యుడి రోజూ వారి జీవన ఆర్థికం మాత్రం పెరగడం లేదని ఆవేదన అన్నారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు సంయుక్తంగా మాట్లాడుతూ భారతదేశంలోనే యువత ఎక్కువ ఉందని చెప్పారు. ప్రపంచంలో 186 కోట్లమంది యువజనులు ఉంటే అందులో 28 శాతం భారతీయులేనన్నారు. నవ యువకులతో నవనవలాడుతున్న యువజన దేశం భారత్ అన్నారు. ఏ దేశానికి లేనంత యువ సంపద మనకున్నప్పటికీ ఉత్తేజం, ఉత్సాహం కరువయ్యాయన్నారు. పాలకుల వినాశకర విద్యా విధానాల కారణంగా దేశంలోని 30శాతం మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అకాశాలు లేవన్నారు.

## జాతీయస్థాయిలో ఉన్నత ప్రతిభను చాటిన అత్తాపూర్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు





హైదరాబాద్( ప్రశ్న న్యూస్) శ్రీ చైతన్య పాఠశాల లో జాతియ స్థాయి లో నిర్వాహించిన ఐ ఎన్ టి ఎస్ ఓ లెవల్ 2 లో అత్తాపూర్ శాఖ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ సంధర్భంగా కలాశాల ప్రిన్సిపల్ వింధ్య మాట్లాడుతు జాతీయస్థాయి జరిగిన ఈ పరీక్షల్లో టౌఫీక్ సుమైర్ ,ఐరామెహక్ 1 బహుమతి బంగారు పథకం మెరిట్ సర్టిఫికేట్ ట్యాబ్ పొందారనీ పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎ.జి.యమ్ శివరామకృష్ణ అభినందిచారు. విద్యార్థులు ఎన్నో ఉత్తమమైనా భహుమతులు గెలుచుకోవాలని విద్యార్తులను మరియు తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వింధ్య ,డీన్ రాజేందర్ రెడ్డి, సి బ్యాచ్ ఇంచార్జ్ నరసింహ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## 17 నుంచి భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులు

**- 29 వరకు జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో కార్యక్రమాలు**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి పై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుల షెడ్యూల్ విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 17 నుంచి 29వ తేదీ దాకా జిల్లాలోని మండల స్థాయిలో భూ భారతి చట్టం పై ప్రజలు, రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ అవగాహన కార్యక్రమాలకు రెవెన్యూ డివిజన్ అధికారులు, అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) , కలెక్టర్ హాజరై ప్రజలకు చట్టంలోని అంశాలను వివరిస్తారని కలెక్టర్ తెలిపారు. 17వ తేదీన ఉదయం 10 గంటలకు బోయినపల్లి మండలం 19వ తేదీన ఉదయం 10 గంటలకు ఇల్లంతకుంట మండలం 21 న మధ్యాహ్నం 2 గంటలకు కోనరావుపేట మండలం 22న ఉదయం 10 గంటలకు చందుర్తి మండలం, మధ్యాహ్నం 2 గంటలకు రుద్రంగి మండలం, 23న ఉదయం 10 గంటలకు వేములవాడ రూరల్ మండలం, మధ్యాహ్నం 2 గంటలకు వేములవాడ మండలం, 24న ఉదయం 10 గంటలకు గంభీరావుపేట మండలం 25న ఉదయం 10 గంటలకు ముస్తాబాద్ మండలం 26న ఉదయం 10 గంటలకు తంగళ్ళపల్లి మండలం 28న మధ్యాహ్నం 2 గంటలకు సిరిసిల్ల మండలంలో 29వ తేదీన ఉదయం 10 గంటలకు ఎల్లారెడ్డిపేట మండలం, మధ్యాహ్నం 2 గంటలకు వీర్నపల్లి మండలంలో భూ భారతి చట్టం పై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని రైతులు, భూ యజమాన్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు తమ మండలాల పరిధిలో జరిగే అవగాహన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. భూ భారతి అవగాహన సదస్సుల జిల్లా నోడల్ ఆఫీసర్ గా సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయ్ ని నియమించినట్లు తెలిపారు.

# లాడ్జీలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**- వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్**

**- వేములవాడ పట్టణంలోని పలు లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు**



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని పలు లాడ్జీలలో బుధవారం వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది పోలీసు సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మాట్లాడుతూ లాడ్జిలలో ఎలాంటి ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, చట్ట వ్యతిరేక పనులకు పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లాడ్జిలకు వచ్చే యాత్రికుల వద్ద సరైన గుర్తింపు కార్డులు తీసుకోవాలని, వారికి సంబంధించిన అన్ని వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు.

# ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలు దోహదపడుతాయి

**- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం - పలు గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**





బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలో,మండలంలోని మర్లపేట,విలాసాగర్ గ్రామాల్లో రైతుల భద్రత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, "రైతులు తాము పండించిన ధాన్యాన్ని సమయానికి,న్యాయమైన ధరకు విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని, తారసపడే ఏ చిన్న సమస్యలకైనా తక్షణమే పరిష్కారం కోసం అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.పర్యటనలో రైతులతో ముఖాముఖీ మాట్లాడిన ఎమ్మెల్యే, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి,మాజీ డీసీఎంస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీం రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, తహశీల్దార్ నారాయణ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ప్రణిత, మార్కెట్ కార్యదర్శి రమణ, మార్కెట్ డైరెక్టర్లు ఎండీ బాబు, మెరుపుల మహేష్, అద్దంకి రమేష్, నిరటి ప్రదీప్, కల్లెపల్లి సతీష్, రోమాల అజయ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ రఘునాథం, శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగుల కనుకయ్య, జంగం అంజయ్య, సంబ లక్ష్మిరాజం, పిట్టల రమేష్, అక్కెనపల్లి ఉపేందర్, పిట్టల మోహన్, నల్ల మోహన్, ద్యావ మహిపాల్ రెడ్డి, మాధవ రెడ్డి, బోయిని పర్శరాములు, మల్లేశం, గుంటి జలందర్, మెరుపుల జలందర్, ఏనుగుల అనిల్, ఎండి మహమ్మద్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు అర్పించిన: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



కనిగిరి (ప్రశ్న న్యూస్) మహా పురుషుడు, పొట్టి శ్రీరాములు పూర్వీకుల జన్మస్థలమైన కనిగిరిలో ఆయన 125 శతజయంతి వేడుకలు జరుపుకోవడం ఆ వేడుకలలో నేను పాల్గొనడం నాకెంతో గర్వంగా ఉంది అని అన్నారు కలెక్టర్ తమీమ్ అన్సారియా తో పాటు దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ . ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్ , ముక్కు ఉగ్రనరసింహారెడ్డి , ముత్తుముల అశోక్ రెడ్డి , ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ , టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ , యర్రగొండపాలెం టీడీపీ ఇన్ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు , ప్రకాశం జిల్లా ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు కోట హనుమంతరావు , జిల్లా లోని ఆర్యవైశ్యులు భారీగా హాజరైనారు. ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు. స్వాతంత్ర్య సమరయోధుడు జతిన్‌దాస్ తరువాత అత్యంత సుదీర్ఘ కాలం నిరాహార దీక్ష చేసిన వారు అమరజీవి పొట్టి శ్రీరాములు ఒక్కరే. స్వాతంత్ర్యోద్యమ కాలంలోనే ప్రత్యేక ఆంధ్ర ఉద్యమానికి పునాదులు పడ్డాయి. పొట్టిశ్రీరాములు గాంధీజీ మార్గంలో పయనించి 1952 అక్టోబర్ 19న మద్రాసులో మహర్షి బులుసు సాంబమూర్తి ఇంటి వద్ద ఆమరణ నిరాహారదీక్షకు దిగారు.దేశవ్యాప్తంగా ఎందరో జాతీయోద్యమనాయకులు ఈ దీక్షను సందర్శించారు. మద్దతుగా మరెంతో మంది ఆందోళనలు చేశారు. 58 రోజుల పాటు దీక్ష కొనసాగించి డిసెంబర్ 15న అసువులు బాశారు. ఆయన ప్రాణ త్యాగంతో దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వం 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పరిచింది. భాషా ప్రాతిపదికన ఏర్పడిన తొలి రాష్ట్రంగా ఆంధ్రరాష్ట్రం ప్రసిద్ధి పొందింది అని అన్నారు. పొట్టి శ్రీరాములు చిన్నతనం నుండే గాంధీజీ ఆశయాలను పుణికిపుచ్చుకుని దేశభక్తితో ఉద్యమాల్లో పాల్గొన్నారు. 'శ్రీరాములు వంటి మరో పది మంది సహచరులు నాకు లభిస్తే ఒక్క సంవత్సరం లోనే బ్రిటిష్ వారి నుండి భారతదేశానికి విముక్తి కల్గించగలనని' గాంధీజీ అన్నారంటే ఆయన ఎంతటి ఉద్యమశీలి అనేది అర్థమవుతుంది. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని నవ్యాంధ్ర పునర్నిర్మాణానికి నడుం బిగించాలి అని అన్నారు.

# సప్తగిరి ప్రసాద్ ను పరామర్శించిన ఎమ్మెల్యే అమర్



తిరుపతి (ప్రశ్న న్యూస్) సినీ నటుడు సప్తగిరి ప్రసాద్ ను పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పరామర్శించారు. సప్తగిరి ప్రసాద్ తల్లి చిట్టెమ్మ ఇటీవల మృతి చెందారు. తిరుపతిలోని సి ఎస్ కన్వెన్షన్ హాల్లో బుధవారం జరిగిన సంస్మరణ కార్యక్రమానికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తో కలిసి అమర్నాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిట్టెమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. సప్తగిరి ప్రసాద్ తో పాటు వారి కుటుంబీకులను వారిరువురు పరామర్శించారు. ఈ సంతాప కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వారి మాతోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

# తాటిపల్లి నీరటి గంగారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



జగిత్యాల జిల్లా బ్యూరో(ప్రశ్న న్యూస్) జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ , జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామ సీనియర్ నాయకులు నీరటి గంగారెడ్డి తండ్రి బుచ్చి రాజం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ కొలుగురి దామోదర్ రావు, గ్రామ నాయకులు నాడెం శంకర్, బక్కశెట్టి ఆంజనేయులు, బొలిశెట్టి గంగారెడ్డి, ఎంబారీ మారుతి,అభి, తదితర నాయకులు ఉన్నారు.

# శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం పై అపోహలు వద్దు :ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (ప్రశ్న న్యూస్ ) శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరగకుండా కొంతమంది ప్రజల్లో అపోహలు సృష్టించి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. నేతాజీ నగర్ లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి,కమిషనర్ పులి శ్రీనివాసులు పర్యటించి, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా నేతాజీ నగర్ చెరువును ఎమ్మెల్యే గళ్ళా మాధవి,కమిషనర్ పులి శ్రీనివాసులు పరిశీలించి, దానిని ఎలా అభివృధి చేయాలన్న దాని మీద చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ గుంటూరు నేతాజీ నగర్ లో ఉన్న చెరువును పరిశీలించడం జరిగింది. గతంలో ఒక ప్రణాళిక లేకుండా ఇష్టానుసారం కాలువలు నిర్మించి, ఆ డ్రైనేజీ నీళ్ళను ఈ చెరువులోకి మళ్ళించడం వలన ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అనారోగ్యానికి గురవ్వటమే కాక, విష సర్పాలు ఇక్కడ చేరటం వలన భయభ్రాంతులకి గురవుతున్నామని ప్రజలు మా దృష్టికి తీసుకొని రావటం జరిగింది. అయితే ఈ సమస్యను ఎలా పరిష్కరించుకోవాలి అని దాని మీద ఈ రోజు కమిషనర్ తో కలిసి పర్యటనకి రావటం జరిగింది. ఈ సందర్భంగా ఈ చెరువును అభివృద్ధి చేయటానికి అనేకమంది దాతలు ముందుకు వస్తున్నారు. ప్రజలు, నగర పాలక సంస్థ సహకారంతో ఈ పనులు త్వరితగతిన ప్రారంభించటానికి కృషి చేస్తున్నాము.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చెయ్యండి: కలెక్టర్ సంతోష్



గద్వాల్ (ప్రశ్న న్యూస్) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాలు నందు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ పథకం క్రింద అర్హులైన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని, పూర్తి పారదర్శకంగా ఎంపిక ఉండాలన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఎంపీడీవోలకు ఆదేశించారు. గ్రామ స్థాయిలో అధికారులు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పర్యవేక్షణకు ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు. ఎంపీడీఓలు క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో స్థలాలను గుర్తించి బేస్‌మెంట్ నిర్మాణం నిర్ధారించాలని ఆదేశించారు. ప్రతి వారం నిర్మాణ పురోగతిపై నివేదికను సమర్పించాలని పేర్కొన్నారు. జాబితాలో కేవలం అర్హులే ఉండేలా పునఃపరిశీలన చేయడంతో పాటు, నిరాకరణ శాతంపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

# ముత్యాలమ్మ జాతర ప్రారంభం



శ్రీకాళహస్తి( ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ముత్యాలమ్మ ఆలయంలో బుధవారం జాతర సంప్రదా యపద్ధతిలో ప్రారంభమైంది. మొదటి రోజు ముత్యాలమ్మకు పాలు, పెరుగు, చందనం, నారికేళ జలం, కలశ జలాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ధూప, దీప కర్పూర హారతులు సమర్పించారు. అ నంతరం భక్తులకు అంబలి ప్రసాదాన్ని పంపి ణీ చేశారు. ఉదయం 9గంటలకు యాదవ కులస్థులు ముత్యాలమ్మ, రేణుకమ్మ ఉత్సవ మూర్తులు, పోతురాజును వెంటబెట్టుకుని గెరిగ ఉత్సవం ప్రాంభించారు. వాయిద్యాలు వాయి స్తూ నృత్యాలు చేస్తూ గ్రామోత్సవం నిర్వ హించారు. ఉదయం మైలు ముగ్గు, రాత్రి 7 గంటలకు శేషపాన్పు ముగ్గు వేశారు. రాత్రి గంగపెట్టెను ఊరేగించారు. భక్తులు పెద్దసం ఖ్యలో పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఏఈవో హేమ మాలిని, సూపరింటెండెంట్ రవి, నాగభూషణం. యాదవ్, లక్ష్మయ్య, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేసిన: హోం మంత్రి అనిత



అనకాపల్లి(ప్రశ్న న్యూస్) కోటవుర ట్ల మండలంలోని కైలాసపట్నం గ్రామంలో జరిగిన దురదృష్టకర ప్రమాదంలో మృతులైన వారి కుటుంబాలను హోం మంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు.మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ధైర్యానిచ్చారు.ఈ సందర్భంగా ఆమె బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సాయం అందజేశారు. కైలాసపట్నం గ్రామానికి చెందినపురంపాప, జీ.గోవిందు, జీ.వేణుబాబు, చౌడివాడ గ్రామానికి చెందిన యస్.బాబురావు, రాజుపేట గ్రామానికి చెందిన దాడి రామలక్ష్మి కుటుంబ సభ్యులకు రూ.15 లక్షల చొప్పున చెక్కులను మంత్రి అనిత అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, ఈ ఘటన అత్యంత దురదృష్టకరమన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సీఎం, డిప్యూటీ సీఎం స్పందించి, అధికారులను, ప్రజాప్రతినిధులను తక్షణమే సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారని ఆమె తెలిపారు. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం అందించామని అన్నారు.ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, మృతుల కుటుంబాల సంరక్షణ బాధ్యతను ప్రభుత్వం భుజాన వేసుకుందన్నారు. మహేష్, బాలసాయి అనే పిల్లల విద్యా భవిష్యత్తును కూడా ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. క్షతగాత్రులకు కూడా చెక్కులు అందజేస్తామని మంత్రి అనిత పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పై దృష్టి సారించండి

**- ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి**



పలమనేర్ (ప్రశ్న న్యూస్ ) ప్రజా సమస్యలపై నాయకులు దృష్టి సారించాలని పలమనేరు శాసన సభ్యుల అమరనాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ యూనిట్ క్లస్టర్ బూత్ ఇంచార్జిలు ముఖ్య నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయా అనే విషయంపై నాయకులకు పూర్తి అవగాహన అవసరమన్నారు. ముఖ్యంగా రేషన్ పంపిణీలో ప్రజలు సమస్య ఎదుర్కొంటున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అదేవిధంగా తాగునీరు ఇబ్బందులు ఎక్కడైనా ఉన్నట్లయితే నాయకులు గుర్తించి వెంటనే అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇక అదే విధంగా నిజమైన లబ్ధిదారులకు పథకాలు సక్రమంగా అందేలా చూడాలన్నరు. ప్రధానంగా పార్టీకి సంబంధించిన కుటుంబ సాధికారిక సారథి గ్రామ స్థాయి మొదలు పార్లమెంటు అనుబంధ కమిటీల నియామకం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఏఎంసి చైర్మన్ రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, రంగనాథ్, నాగరాజు రెడ్డి, సోమశేఖర్ గౌడ్,ఆనంద్, కుట్టిలతో పాటు సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, బ్రహ్మయ్య, సుబ్రహ్మణ్యం గౌడు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధిలో లీడ్ బ్యాంకు కీలకపాత్ర: కలెక్టర్ డా. లక్ష్మీశ



విజయవాడ (ప్రశ్న న్యూస్) లీడ్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ నూతన రీజనల్ మేనేజర్, ఎన్‌టీఆర్ జిల్లా డీసీసీ డీఎల్ఆర్‌సీ కన్వీనర్ ఎంవీ తిలక్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ డా. .లక్ష్మీశను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.కలెక్టర్ లక్ష్మీశ నూతన కన్వీనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా సమగ్రాభివృద్ధిలో లీడ్ బ్యాంక్‌ది కీలక పాత్ర అని. డీసీసీ-డీఎల్ఆర్‌సీ కన్వీనర్‌గా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో చేరువచేయడంలో, వివిధ రకాల బ్యాంకు రుణాల మద్దతులోనూ సానుకూల దృక్పథంతో ముందడుగు వేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ కోరారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కె.ప్రియాంక పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు రాబడతా

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం**



దెందులూరు ( ప్రశ్న న్యూస్ ) ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని రహదారుల అభివృద్ధికి అవసరమైన నిధులు కేంద్రం నుంచి రాబడతానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. దెందులూరు మండలం సోమవరప్పాడులో రూ.74 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డు, సిమెంటు రోడ్డును, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రారంభించారు. అంతకు ముందు సోమవరప్పాడు ప్రధాన కూడలి వద్ద మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారకరామారావు విగ్రహానికి ఎంపీ మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమ గ్రామంలో రహదారి అభివృద్ధికి కృషి చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు సోమవారప్పాడు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎంపీ మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై పూలవర్షం కురిపించి తమ అభిమానం చాటుకున్నారు. అనంతరం పెదవేగి మండలం గోపన్నపాలెం నుండి రామసింగవరం వరకు రూ.3 కోట్లతో నిర్మిస్తున్న రహదారి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించారు.

# భూములకు పట్టా పాస్ బుక్స్ ఇవ్వండి

**గతంలో ఇస్తామని హామీ ఇచ్చిన అధికారులు.**

**వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా సిపిఎం పార్టీ మద్దతు.**

మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కొల్చారం మండలం కొంగోడు గ్రామం సర్వే నంబర్ 209 లో గత 70 సంవత్సరలుగా తాతలు, తండ్రులు కబ్జాలో ఉన్న రెవెన్యూ భూమికి పట్టా పాస్ బుక్స్ కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం నర్సాపూర్ ఆర్డీఓ కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ధర్నాకు సిపిఎం పార్టీ మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు మాట్లాడుతూ గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూపోరాటాలు చేసిన పోరాటాలకు అధికారులు స్పందించి 2012 సంవత్సరంలో సర్వే చేసి పట్టా పాస్ బుక్స్ ఇస్తామని హామీ ఇచ్చిన నేటివరకు ఒక్కరికి కూడా పాస్ బుక్ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు 70 సంవత్సరలా నుండి కబ్జాలో ఉన్న భూమికి పాస్ బుక్స్ కావాలని 2002 నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేయడంతో 7 మంది పై కేసులు కూడా పెట్టారని గుర్తుచేశారు. 209 సర్వే నంబర్ లో 93.13 ఎకరాల భూమి ఉందని అందులో గ్రామానికి చెందిన 110 కుటుంబాలు వ్యవసాయం చేస్తు సంవత్సరనికి రెండు పంటలు తీస్తున్నారని గుర్తుచేశారు. అధికారులు సర్వే చేసినప్పటికే 8 టన్స్ ఫారలు, 28 బోర్లతో రైతులు వ్యవసాయం చేస్తున్నారని వారు తెలిపారు. 2012 సంవత్సరలో రెవిన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు కలిసి సర్వే నిర్వహించి పట్టా సర్టిఫికెట్స్ ఇస్తామని చెప్పిన నేటివరకు ఇవ్వకపోవడం సరైనది కాదన్నారు. సర్వే అనంతరం 24 మంది పేర్లు మాత్రమే నిర్ణయిస్తూ మండల రెవెన్యూ అధికారులు తెలిపిన అందులో 4 మంది కబ్జాలో లేకున్నా ప్రతిపదించడంలో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందాన్నారు. ఇప్పటికైనా రైతులు కాస్తులో, కబ్జాలో ఉన్న భూములకు పట్టా పాస్ బుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున్న ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆర్డీఓ మాట్లాడుతూ నిజమైన రెవెన్యూ భూమి ఐతే తప్పకుండ ప్రభుత్వం చెప్పున్నట్లు మీకు పాస్ బుకులు వచ్చేవిధంగా చూస్తామని హామీ ఇచ్చారు. భూ భారతి ఈ మధ్యలోనే వచ్చిందని 2,3 నెలలు తర్వాత కచ్చితంగా సర్వే చేసి అర్హులకు పాస్ బుక్స్ వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఏసు, స్వామి, దుర్గయ్య, దాసు, మధు, పోచయ్య, అనసూజా, సంతోష, కమలమ్మ, నిర్మల, పోచమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశం

**- ఏపీ విప్ ఎమ్మెల్యే సౌమ్య**



నందిగామ (ప్రశ్న న్యూస్) ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సౌమ్య తెలిపారు. బుధవారం కంచికచర్ల మండల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు వినతులు అందజేశారు. తాగునీటి సమస్యలు,రెవెన్యూ, గృహ నిర్మాణాలు,కరెంటు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఎక్కడికక్కడ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పని చేస్తుందని అలానే ప్రజాక్షేత్రంలో ఎక్కడ సమస్యలు తలెత్తిన వాటిని పరిష్కరించే దిశగా ప్రజల వద్దకే కూటమి ప్రభుత్వం నేరుగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని అధికారులకు ఆదేశాలు జారీచేసి పరిష్కరించే దిశగా పనిచేయుట కొరకే ప్రతి మండల కేంద్రాలలో ప్రజా ప్రతినిధులు ప్రజల వద్దకే వచ్చి ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని రెవిన్యూ అధికారులు ఎక్కడా కూడా అలసత్వం వహించకుండా తక్షణమే సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని సూచించారు. ప్రజా దర్బార్ నందు వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూటమి నేతలు అధికారులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు కాకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- కలెక్టర్ తమీమ్ అన్సారియా**



ప్రకాశం( ప్రశ్న న్యూస్) బాల్య వివాహాలు లేని జిల్లాగా ప్రకాశం జిల్లాను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ తమీమ్ పేర్కొన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాలు సందర్భంగా కనిగిరి ఎంపిడిఓ కార్యాలయంలో గర్భవతులకు నిర్వహించిన సామూహిక శ్రీమంతాల కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, శాసన సభ్యులు డా ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ, కనిగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీ అబ్దుల్ గఫూర్, ఎంపిపి శ్రీ ప్రకాశం, ఆర్డిఓ శ్రీ కేశవర్ధన్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుండి 22 వ తేదీ వరకు 15 రోజుల పాటు నిర్వహిస్తున్న 7వ పౌష్టికాహార పక్షోత్సవాల్లో పోషణ్ పఖ్వాడా. బాగంగా ఈ రోజు మాతా శిశు సుఖీభవ సామూహిక శ్రీమంతం వేడుకలు నిర్వహించడం, తల్లిపాలు పై అవగాహన కౌన్సెలింగ్ ఇవ్వడం, సెక్రటేరియట్ స్థాయిలో విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ డే నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం మొదటి 1000 రోజుల (గర్భస్త దశ నుండి 2 సంవత్సరాల వరకు సంరక్షణపై శ్రద్ధ వహించుట, గర్భిణీ తల్లికి హిమోగ్లోబిన్ స్థాయిని మెరుగుపరచడం, గర్భిణీ తల్లి ఒత్తిడి ఆందోళనను తగ్గించడానికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడం, తల్లి బిడ్డను కాపాడటానికి కుటుంబం సమాజం నుండి మద్దతును నిర్ధారించడం, మెరుగైన పోషకాహారం సకాలంలో టీకాలు వేయడం, తల్లి శిశు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, శిశువు చిన్న పిల్లలకు పౌష్టికాహార పద్ధతులపై తల్లి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం మన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మరియు ఐసిడిఎస్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల పేరుతో అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు

**- ఎమ్మార్వో బి.మాలతి**



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పథకాలలో మధ్యవర్థుల వల్ల కొంత అవినీతి జరుగుతున్నట్లు ప్రచారం కొనసాగుతుంది.దీనికి స్పందించిన ధర్పల్లి మండల తహసీల్దార్ స్పందించి ఇందులో భాగంగానే మధ్యవర్థులు ప్రభుత్వ పథకాలను డబ్బులతో కొనవచ్చని ధర్పల్లి మండలంలో మధ్యవర్తులు లబ్ధిదారులకు ఆశ చూపి లబ్ధి దారులు ఆన్లైన్ సెంటర్లు,మీ సేవ సెంటర్ల చుట్టు తిరిగి మీ సమయాన్ని వృధా చేసుకోవద్దని అర్హులైన లబ్ధిదారులు రేషన్ కార్డుకు సంబంధించి అప్లై చేయడం వృధా అంటూనే మోసపోరితమైన మాటలు చెప్తూ లబ్ధిదారుల నుండి మధ్య వ్యర్థులు తమకు సుమారు ఒక రేషన్ కార్డుకు 2000 చొప్పున డబ్బులు చెల్లిస్తే ఒకే రోజులో ఎలాంటి ఆన్లైన్ విధానం లేకుండానే రేషన్ కార్డు ఇప్పిస్తానని చెప్తూ కొంతమేరకు డబ్బులను మధ్య వ్యర్థులు వసూలు చేస్తున్నట్లు మండల తాసిల్దార్ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారులు ఆన్లైన్ విధానాన్నే నమ్మాలని అధికారులు లబ్దిదారుల సర్వే నిర్వహించి ఒక ప్రత్యేక పద్ధతి ద్వారా లబ్ధి దారులకు అధికారికంగా ప్రభుత్వ పథకాలను ప్రతీ ఒక్క లబ్ధి దారులకు అందేలా చూస్తామని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే లబ్ధిదారులే నేరుగా మండల రెవెన్యూ కార్యాలయానికి వచ్చి సమాచారం తెలుసుకోవలసిందిగా తెలిపారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మండల రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు రూపంలో ఇచ్చినట్లయితే సమస్యలను పరిష్కరించే దిశగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని తెలిపారు. లబ్ధిదారులు అనవసరంగా మధ్యవర్తులను నమ్మ వద్దని,నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం చేపట్టే ప్రతిష్టాత్మకమైన పథకాలకు సంబంధించి ఎవరైనా డబ్బులు అడిగినట్లయితే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరారు. ప్రభుత్వ పథకాల పేరుతో ఎవరైనా అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## సమస్యలపై గళ మెత్తిన :డాక్టర్ వివేక్



మహబూబాబాద్(ప్రశ్న న్యూస్) జిల్లాలో ఉన్న ఏకైక పిజి కళాశాల ఎత్తివేసే కుట్రలు జరుగుతున్న నేపథ్యంలో , విద్యార్థులకు అండగా విద్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా, పిజి కళాశాల ఎత్తేస్తే మరో ఉద్యమం తప్పదు అని తక్షణమే నూతన భవనం ఏర్పాటు చేసి రెగ్యులర్ స్టాఫ్ నియమించాలని కోరారు. డోర్నకల్ నియోజకవర్గ కేంద్రంగా జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి అని వివేక్ కోరారు. డోర్నకల్ మండలం ప్రజల విద్యార్థుల చిరకాల వాంఛ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, 2 దశబ్ద కాలంగా పోరాటం చేస్తున్న విద్యార్థుల పోరాటం పై ఎందుకు స్పందించడం లేదని, తక్షణమే జూనియర్ కళాశాల ఏర్పాటుచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. విద్యా వ్యవస్థపై నిర్లక్ష్యం చేస్తే నిరసనలు తప్పవు విద్యారంగం పట్ల ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన కచ్చితంగా ప్రత్యక్ష పోరాటాలు చేసి సాధించుకుంటామని డాక్టర్ వివేక్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వివేక్ తో డి ఎస్ ఎఫ్ ఐ నేతలు శాంతి కుమార్, సాయి కుమార్, గుగులోతు సూర్య ప్రకాష్, శ్రీకాంత్, దేవేందర్, దీపక్, మహేందర్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్, ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్, విష్ణు నాయక్, ఏదేళ్ల వెంకన్న, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, గణేష్, రవి, విద్యార్థులు పాల్గొన్నారు

## అనుమానిత వస్తువులను నేరస్తులను గుర్తించడంలో పోలీస్ జాగిలాలు కీలకం: ఎస్పీ దామోదర్



ప్రకాశం (ప్రశ్న న్యూస్) కేసుల ఛేదనలో పోలీసులతో ధీటుగా జాగిలాలు కూడా సిద్ధం అనినేరాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం పోలీసు జాగిలాలు కీలకంగా నిలుస్తున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గల డాగ్ స్క్వాడ్ యూనిట్ ను ఎస్పీ సందర్శించి, డాగ్ స్క్వాడ్ యూనిట్ పరిసరాలను, అక్కడ ఉన్న వివిధ జాగిలాలను, వాటి గదులను, అందించే ఆహారాన్ని, వాటికి ఉపయోగించే వివిధ రకాల పరికరాలను పరిశీలించారు. జాగిలాలకు సంబంధించిన పలు విషయాలు గురించి డాగ్ హ్యాండ్లర్స్ ఎస్పీ కి వివరించారు. జాగిలాల ఆరోగ్య పరిస్థితిని, వాటికి అందించే ఆహార గురించి అడిగి తెలుసుకుని వాటి యొక్క శ్రద్ధ, ప్రతిస్పందనను పరిశీలించారు. ప్రేలుడు పదార్థాలను పసిగట్టే నాలుగు జాగిలాలు, క్రైమ్ ట్రాకర్స్ రెండు జాగిలాలు యొక్క పనితీరును ఎస్పీ స్వయంగా పరిశీలించారు.వేసవి కాలం దృష్ట్యా డాగ్ స్క్వాడ్‌లోని జాగిలాలకు వాతావరణం అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సిబ్బందికి సూచించారు.

## కీలక విజయాన్ని సాధించిన జిల్లా పోలీసులు: ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి( ప్రశ్న న్యూస్) జిల్లా పోలీసులు 2025 ఏప్రిల్, 16వ తేదీన, కోటవురట్ల మండలం, రాజుపేట జంక్షన్ వద్ద వరుసగా ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసి, మొత్తం 23 కేసులలో దొంగతనమైన 63 తులాల బంగారం, 6.5 తులాల వెండి మరియు రూ.15,000 నగదు, మొత్తము సుమారు రూ.63 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసులో 5 గురు నిందితులను అరెస్ట్ చేసి, ఒక జువెనైల్‌ను జువెనైల్ హోమ్‌కు తరలించారు. ఈ నిందితులు అనకాపల్లి జిల్లాలోని తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తూ, రాత్రి వేళ దొంగతనాలకు పాల్పడేవారు. వారి ఆధారంగా, నేరాల చరిత్రతో పాటు ఆధునిక సాంకేతిక పద్ధతులు వినియోగించి నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడంలో పోలీసు శాఖ విజయవంతమైంది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు ప్రజలలో భయం కలిగించకుండా, అప్రమత్తతతో ఉండాలని సూచిస్తున్నాము. అనుమానస్పద వ్యక్తులను ప్రశ్నించడం, తమ ఇంట్లో విలువైన డబ్బు, బంగారం విలువ గలవి బ్యాంకు లాకర్లో భద్రపరుచుకోవాలన్నారు. తమ ఇళ్లకు తాళాలు వేయడమే కాకుండా, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, బయటి ప్రాంతాలకు వెళ్ళేవారు స్థానిక పోలీసులతో కలిసి ఎల్.హెచ్.ఎం.ఎస్ లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం సేవలు వినియోగించుకోవాలన్నారు. నేరాలపై కఠినంగా వ్యవహరించడమే కాకుండా, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అదనపు ఎస్పీ ఎల్.మోహన్ రావు, నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ పి.శ్రీనివాసరావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కె.అప్పలనాయుడు, నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రామకృష్ణా, కోటవురట్ల ఎస్సై ఎస్.రమేష్, సిసిఎస్ ఎస్సై పి.రమేష్ ఇతర అధికారులు, సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ కు ఉత్తమ ప్రశంసా పత్రం




కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిన నెలవారీ క్రైమ్ సమీక్షా సమావేశంలో భాగంగా మార్చి నెలలో ఫోక్సో కేసులో నిందుతుడికి జీవిత ఖైదు తో పాటు వివిధ కేసులలో నిందితులకు శిక్షలు పడే విదంగా కృషి చేస్తు డిసిఆర్.బి నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో పర్యవేక్షణ విధులు చేస్తున్న ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ ద్వారా ప్రశంస పత్రం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, డిసిఆర్.బి డిఎస్పీ ఎన్ మల్లయ్య స్వామి, డిసిఆర్.బి ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్, డిసిఆర్.బి సిబ్బంది ఎస్సై ప్రవీణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

## వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీని రైతులు అందిపుచ్చుకోవాలి :జాయింట్ కలెక్టర్ కార్తీక్




నెల్లూరు (ప్రశ్న న్యూస్) కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో వ్యవసాయంలో కిసాన్ డ్రోన్ల వినియోగం-ఉపయోగాలపై జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రైతులనుద్దేశించి మాట్లాడుతూ అన్నదాతలకు వ్యయప్రయాసలు లేకుండా తక్కువ ఖర్చుతో మెరుగైన ఆదాయం పొందేందుకు అనేక నూతన శాస్త్ర, సాంకేతిక పద్ధతులు అందుబాటులోకి వస్తున్నట్లు చెప్పారు. అందులో భాగమే ఈ కిసాన్ డ్రోన్ల వినియోగం అని జేసీ అన్నారు. ఈ డ్రోన్లను వినియోగించి పురుగుల మందులను పిచికారీ చేయడం వలన శ్రమ, ఖర్చు రెండూ తగ్గుతాయని, రైతుకు అన్నివిధాల ఉపయోగకరంగా వుంటుందని వివరించారు. ఒక్కొక్క డ్రోన్ ఖరీదు రూ.10:లక్షలు కాగా 80శాతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ అందిస్తున్నట్లు చెప్పారు. బ్యాంకులు రుణ సదుపాయం కూడా అందిస్తున్నట్లు చెప్పారు. ఎంపిక చేసిన కంపెనీల ప్రతినిధులు డ్రోన్లను రైతులకు అందించి, డ్రోన్ వినియోగంపై శిక్షణ కూడా ఇస్తారన్నారు. రైతులందరూ ఐదుగురు చొప్పున గ్రూపుగా ఏర్పడి ఈ డ్రోన్‌ను పొంది వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతులతో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

ప్రజాప్రశ్న

హైదరాబాద్, గురువారం 17, ఏప్రిల్ 2025

## కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ భూసేకరణ పెండింగ్ పరిహారం త్వరగా చెల్లించాలి

**క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్**



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్)కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ భూసేకరణ పెండింగ్ పరిహారం త్వరగా చెల్లించాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ అన్నారు. క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ భూ సేకరణ పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు.కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ అభివృద్ధి పనులలో పెండింగ్ భూ సేకరణ పరిహారం చెల్లింపుల స్థితి గతుల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ మాట్లాడుతూ మనోహరాబాద్ నుంచి కొత్తపల్లి వరకు 151 కిలో మీటర్ల రైల్వే లైన్ అభివృద్ధి పనులు భాగంగా భూ సేకరణ పెండింగ్ పరిహార చెల్లింపు సంబంధిత లబ్ధిదారులకు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. సిద్దిపేట, మెదక్ ,కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలను సికింద్రాబాద్ రైల్వే లైన్ కలపడం వల్ల పారిశ్రామికంగా ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, మనోహరాబాద్ నుంచి గజ్వేల్ వరకు 32 కిలోమీటర్లు, గజ్వేల్ నుంచి సిద్దిపేట వరకు 40 కిలోమీటర్లు, సిద్దిపేట నుంచి సిరిసిల్ల వరకు 40.80 కిలోమీటర్లు, సిరిసిల్ల నుంచి కొత్తపల్లి వరకు 39 కిలోమీటర్ల 4 దశలలో పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం రెండవ దశ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ పనులు చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం నుంచి భూసేకరణ పూర్తి చేసి రైల్వే కు అప్పగించాలని అన్నారు. పెండింగ్ భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గంలోని రుద్రంగి బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్ వివాహ వేడుకలకు బుధవారం హాజరై, నూతన వధూవరులను వేములవాడ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు దంపతులు ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట రుద్రంగి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాగరాజు జన్మదిన వేడుకలు





బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు జేరిపోతుల నాగరాజు జన్మదిన వేడుకలను మంగళవారం రాత్రి బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పలువురు యువకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి, మిఠాయిలు తినిపించి,శాలువాలతో ఘనంగా సన్మానించి, నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ, బోయినిపల్లి మండలాభివృద్ధికి పాటుపడడంలో భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని,ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన డాక్టర్ లక్ష్మి



దర్శి (ప్రశ్న న్యూస్) తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీను దర్శి మీడియా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డాక్టర్ లక్ష్మీ ని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన డాక్టర్ లక్ష్మి జర్నలిస్టుల ఇళ్లస్థలాల విషయంపై రెవెన్యూ అధికారులతో చర్చించారు. స్థానిక ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ తో మాట్లాడి వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. మనం ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా అర్హులైన జర్నలిస్టులందరికీ న్యాయం చేస్తామని డాక్టర్ లక్ష్మి హామీ ఇచ్చారు. ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వ స్థలాలను పరిశీలించాలని రెవెన్యూ అధికారులను డాక్టర్ లక్ష్మీ కోరారు. త్వరితగతిన ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన నేను ముందుంటానని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టులందరూ డాక్టర్ లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ లక్ష్మీను కలిసిన వారిలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సోనియా, రాహుల్ బెయిల్‌పై వున్నారు

**- కాంగ్రెస్ నిరసనలకి దిగడం సిగ్గుచేటు.**
**- బీజేపీ ఏపీ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ**

**విజయవాడ** కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసనలు జరపాలని మాట్లాడుతోంది వారికి ఖచ్చితంగా నిరసన తెలిపే హక్కు ఉంది, కానీ వారికి భూమి మరియు నిధులను దోచుకునే హక్కు లేదని బీజేపీ ఏపీ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కుటుంబ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ నిరసనలకి దిగడం సిగ్గుచేటు. న్యాయస్థానాలపై కాంగ్రెస్ కి నమ్మకం లేదు. అక్రమంగా దోచుకున్న భూముల కోసం సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ ఆందోళనకి దిగుతున్నారు. నేషనల్ హెరాల్డ్ 1937లో ప్రారంభించబడింది. ప్రారంభంలో, దీనికి 5,000 మంది వాటాదారులు ఉన్నారు. అంటే ఇది ఎప్పుడూ నెహ్రూ కుటుంబం యొక్క వ్యక్తిగత ఆస్తి కాదు. ఆ యుగంలోని అనేక మంది ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల మద్దతు కూడా దీనికి లభించింది. 2008లో, నేషనల్ హెరాల్డ్ ప్రచురణ మూసివేయబడింది. ఆ తర్వాత, కాంగ్రెస్ పార్టీ నేషనల్ హెరాల్డ్‌కు ?90 కోట్లు ఇచ్చింది. కాంగ్రెస్ అనేక మినహాయింపులు పొందుతున్న రాజకీయ పార్టీ, కానీ ఒక రాజకీయ పార్టీ చట్టబద్ధంగా పార్టీ నిధులను ప్రైవేట్ సంస్థకు బదిలీ చేయదు ఇది పూర్తిగా చట్టవిరుద్ధమని అన్నారు. మొత్తం నేషనల్ హెరాల్డ్ ఆస్తిని గాంధీ కుటుంబం నియంత్రణలోకి తీసుకురావడానికి, కాంగ్రెస్ కార్పొరేట్ కుట్రకు పాల్పడింది. యంగ్ ఇండియన్ అనే కంపెనీని ఏర్పాటు చేశారు, దీనిలో 38% వాటాను సోనియా గాంధీ మరియు మరో 38% వాటాను రాహుల్ గాంధీ కలిగి ఉన్నారు. ?9 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను ఈ కంపెనీకి బదిలీ చేశారు. ?9 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను బదిలీ చేసిన తర్వాత, నేషనల్ హెరాల్డ్ ఆస్తి మొత్తం యంగ్ ఇండియన్ నియంత్రణలోకి వచ్చిందని అన్నారు. ఈ విషయంలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఇఆ) అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు మోతీలాల్ వోరా, తరువాత పవన్ బన్సాల్, ఆపై సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీలను ప్రశ్నించింది. మొత్తం కేసులో, ?90 కోట్ల రుణాన్ని కేవలం ?50 లక్షలకు బదులుగా రద్దు చేశారు. వేల కోట్ల విలువైన ఆస్తిని వారి పేరులోకి కేవలం 50 లక్షలకు బదిలీ చేయడానికి సమర్థవంతంగా అనుమతించారని అన్నారు.?

కోర్టు ఈ నెల 21న విచారణను షెడ్యూల్ చేసింది మరియు దాని చుట్టూ చాలా గందరగోళం నెలకొంది. సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ బెయిలపై ఉన్నారు. ముత్తం చర్యను కొట్టివేయాలని వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు కానీ ఎటువంటి ఉపశమనం లభించలేదు. అందించిన ఏకైక ఉపశమనం ఏమిటంటే వారు స్వయంగా హాజరు కాకుండా వారి న్యాయవాదుల ద్వారా కోర్టులో హాజరు కావచ్చు. గత నాలుగు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి ఉంది, ఈ సమయంలో రాహుల్ గాంధీ మరియు సోనియా గాంధీ సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వలేకపోయారు. చట్టం తన పని తాను చేసుకుంటూ ఉండగా, కాంగ్రెస్ ఎందుకు నిరసనలు చేయాలనుకుంటుందని అన్నారు. కొంతమంది పార్లమెంటు సభ్యులు మరియు ప్రఖ్యాత న్యాయవాదులు కూడా ఈ విషయంపై నిరాధారమైన వాదనలను ప్రదర్శిస్తున్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను బిజెపి అడగాలనుకుంటోంది: చట్టం తన పని తాను చేసుకోవాలా? వేల కోట్ల విలువైన ఆస్తులను కాంగ్రెస్ అక్రమంగా తమ ఆధీనంలోకి తీసుకోవడానికి కుట్ర పన్నితే మనం మనంగా ఉండాలా? నేషనల్ హెరాల్డ్ కథనం చాలా ఆసక్తికరంగా ఉంది. ఈ వార్తాపత్రిక కోసం డబ్బును సేకరించే వ్యక్తులు సరైనవారు కాదని సర్దార్ పటేల్ అన్నారు. ఇది ఆందోళన కలిగించే విషయం. వీరందరూ నిజమైన కాంగ్రెస్ నాయకులు, మరియు అన్ని లేఖలు అందుబాటులో ఉన్నాయి.

నెహ్రూ జీ ఏమి చెప్పారో, సుదా పటల్ ఏమి చెప్పారో, ప్రతిదీ రికార్డ్ చేయబడింది. ఆ సమయంలో కూడా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రభాను గుప్తా ఈ వార్తాపత్రిక కోసం చాలా నిధులు సేకరించారు. ఈ వార్తాపత్రిక జాతి స్వరంగా మారుతుందని చెప్పబడింది, కానీ దానిని నెహ్రూ కుటుంబం స్వరంగా మార్చారు సర్దార్ పటేల్ ఏమనుకున్నారు? ఇది చంద్రభాను గుప్తా ఆత్మకథలో ప్రస్తావించబడింది. దాని గతం మరియు వర్తమానం రెండింటినీ అర్థం చేసుకోవడం ముఖ్యం. యంగ్ ఇండియా బదిలీ చేయబడినప్పుడు, దాదాపు 25? 26 కోట్ల రూపాయల ప్రకటనలు వచ్చాయి. స్వాతంత్ర్య పోరాటంలో దేశంలోని నిజమైన యోధుల గొంతుకగా ఉన్న ఆ వార్తాపత్రికను కాంగ్రెస్ వ్యక్తిగత వ్యాపారంగా మార్చింది మరియు దాని ఏటీఎం గా మారింది. భారతీయ జనతా పార్టీ దీనిని తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగానే వడదెబ్బ బాధితులకు 4 లక్షల పరిహారం

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**



**మంథని** వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగానే వడదెబ్బ బాధితులకు 4 లక్షల పరిహారం ప్రకటించారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అన్నారు.బుధవారం మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి కూలీలతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడదెబ్బతో చనిపోయిన వ్యవసాయ కార్మికులకు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా చేసిన పోరాటాల ఫలితంగానే కాంగ్రెస్ ప్రభుత్వం వడదెబ్బతో చనిపోయిన కుటుంబాలకు 4 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించి జీవో జారీ చేసిందని ఎక్స్గ్రేషియా 4 లక్షలు కాకుండా పదిలక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం కూడా ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.అలాగే ఉపాధి హామీ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటివరకు కూలీల డబ్బులు ఇవ్వలేదని వెంటనే విడుదల చేసి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## భూ సమస్యలు తీర్చడానికి భూ భారతి

**- కోదండరెడ్డి, రైతు కమిషన్ చైర్మన్**

**హైదరాబాద్** కరోనా సమయంలో సైతం లెక్కచేయకుండా పంట సాగుచేసిన రైతులకు ధన్యవాదాలు. రెవెన్యూ శాఖ అన్ని శాఖలకంటే కీలకం. ఎన్ని ఇబ్బందులు వచ్చిన రైతుల కోసం కాంగ్రెస్ అధికారంలో వున్న సమయంలో చాలా సంస్కరణలు తీసుకొచ్చిందని రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. పొల్కంపల్లిలో జరిగిన రైతు కార్యక్రమంలో అయన మాట్లాడారు. ఇందిరా గాంధీ తర్వాత రేవంత్ రెడ్డి రైతు లకోసం ఎక్కువగా ఆలోచన చేస్తున్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను ఆగం చేసింది. కేసీఆర్, కేటీఆర్ కలిసి రెవెన్యూ అధికారాలను కేంద్రీకృతం చేశారు. ప్రైవేట్ కంపెనీ చేతికి ధరణి పోర్టల్ ఇచ్చారు. ధరణి వల్ల లక్షలాది మంది రైతులు ఆగమయ్యారు . సీఎం రేవంత్ రెడ్డి రైతుల భూ సమస్యలు తీర్చడానికి భూ భారతిని తీసుకొచ్చారు. నాతోపాటు న్యాయశాస్త్రం చదువుకున్న సునీల్.. భూ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నారు. ఇందిరా ఏవిదంగా లక్షల ఎకరాల భూమిని పంపిణి చేసిందో.. ఈ నాడు రేవంత్ లక్షల ఎకరాల భూమిని చిక్కులను తొలగిస్తున్నారు. రైతులకోసమే రైతు కమిషన్ వేశారు. కమిషన్ లో వున్న వారాంతం రైతులుగా పనిచేసినవారే నని అన్నారు.

నా జీవితంలో ఇప్పటి వరకు చూడాలే ఏకకాలంలో 21 వేలకోట్ల రుణమాఫీ చేయలేదు. 500 రూపాయల బోనస్, భరోసా పథకాలన్నీ రైతులకోసం చేసినవే. వినోవా భావే గారు దేశమంతా తిరిగి భూములు పేదోళ్లకు పంచిపెట్టారు. భూదాన్ భూములు కూడా అలా వచ్చినవే. సీఎం రేవంత్ రెడ్డి ఏదైన నిర్ణయం తీసుకుంటే వెనక్కి పోడు. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పి చేసిండు. అంబెద్కర్ జయంతి రోజు భూ భారతి తెచ్చారని అన్నారు.

## రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియా

**- నుమరుగవుతున్న చెరువు**

**సూర్యాపేట** సూర్యాపేట జిల్లాలో "మైనింగ్ మాఫియా" రెచ్చిపోతుంది.చివ్వెంల మండలంలోని రాజు తండా చెరువును తమ కబంధ హస్తాల్లో బంధించి,మట్టిని దోచుకుతింటోంది.కళ్ల ముందే చెరువు మాయమవుతున్నా అధికారులు గమనించడంలేదు.ఈ అక్రమాల వల్ల పర్యావరణం ఛిద్రమవుతోంది.భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి.

వ్యవసాయ భూములు నిస్సారంగా మారుతున్నాయి. రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతూ కోట్లకు పడగలెత్తుతున్న అక్రమార్కులపై మైనింగ్ శాఖ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానం గా మారింది.జిల్లా మైనింగ్ శాఖ అధికారులు ఏం చేస్తున్నారు? వారి బాధ్యత ఏమిటి? ప్రజల సొమ్మును, ప్రకృతిని దోచుకుంటున్నా కళ్లు మూసుకున్నారా? ఈ నిర్లక్ష్యానికి ఎవరు బాధ్యత వహిస్తారు మాఫియాను పెంచి పోషిస్తున్నది ఎవరని పలు ప్రశ్నలకు జవాబులు దొరకడంలేదు.ఈ అక్రమ దందా ప్రజల భవిష్యత్తుతో ముడిపడిన అంశంగా ప్రభుత్వం గుర్తించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**వైయస్సార్** కమలాపురం నగర పంచాయతీ లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. స్థానికుల వివరాల ప్రకారం.... రైల్వే గేటు సమీపాన ట్రాక్టర్ స్కూటర్ ఢీకొన్న సంఘటనలో ఓ మహిళ మృతి చెందింది.

మృతి చెందిన మహిళ పట్టణంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన సరోజమ్మగా గుర్తించారు. ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ ను వదిలేసి పరార్ అయ్యారు అని స్థానికులు తెలిపారు. ఈ మేరకు కమలాపురం ఎస్సై విద్యాసాగర్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాద సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భూ భారతి చట్టంపై అవగాహన కల్పించిన కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి** భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు మండలస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు.బుధవారం ఐడిఓసి సమావేశపు హాలులో తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, గిర్దావర్లతో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలపై రూపొందించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహణకు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు ప్రతి మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అవగాహన సదస్సులకు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చేలా గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని సూచించారు. రెవెన్యూ శాఖలో పని చేసే ప్రతి ఉద్యోగికి ఈ నూతన చట్టంపై సమగ్రమైన, స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజలు కార్యాలయాలకు వచ్చినపుడు, వారికి చట్టం యొక్క నిబంధనలు, ప్రయోజనాలు సులభంగా అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో భూ భారతి హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసి ప్రజలకు సహాయతను అందచేయాలని ఆదేశించారు. గతంలో ఉన్న ధరణి స్థానంలో ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తెచ్చిన భూ భారతి చట్టం యొక్క విధి విధానాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని ఆయన సూచించారు. భూ భారతి చట్టంపై ప్రజల యొక్క స్పందన సేకరించాలని అన్నారు. అవగాహన సదస్సులలో నూతన చట్టం ఏ విదంగా అమలు జరుగుతుంది, చట్టం యొక్క ప్రధాన లక్ష్యం ప్రజలకు తెలియచేయాలని తెలిపారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా నిష్పక్షపాతంగా భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అక్రమాలకు పాల్పడితే సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదుతో పాటు శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకోవడంతో జరుగుతుందని, విధుల నుండి తొలగించడం కూడా ఉంటుందని, చాలా జాగ్రత్తగా చట్టం ప్రకారం సేవలు అందించాలని సూచించారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహణపై మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి అవగాహన కార్యక్రమాలు విజయవంతానికి కృషి చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టం ... రైతుల చుట్టం అనే నాలుగు పేజీలతో కూడిన పుస్తకాన్ని తహసీల్దార్లకు అందచేశారు.అంతకు ముందు భూ భారతి చట్టం యొక్క విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని మండలాల తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, గిర్దావర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్య

**- షాద్ నగర్ లింగారెడ్డిగూడ గ్రామ శివారులో ఘటన**
**- కుడి చేతికి జై బాలయ్య టాటూ..!**



**రంగారెడ్డి** షాద్ నగర్ శివారులోని లింగారెడ్డి గూడా గ్రామం ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు సుమారు 25 నుండి 30 సంవత్సరాల వయసు గల వ్యక్తిని హత్య చేసినట్టు పోలీసులు ఒక నిర్ధారణకు వచ్చారు హత్య కాబడిన వ్యక్తి ఐదు అడుగుల అంగుళాల హేత్తు కల్గి బక్క పలచని వ్యక్తి ఓవల ఆకారంలో ఉన్న ముఖం గడ్డం కలిగిన లేత రంగు చాతి ఎడమవైపున ఒక దీర్ఘ చతురస్ర రకం టాటూ కుడి చేతిలో ఒక టాటూ తెలుగులో జై బాలయ్య ఎడమ చేతిలో ఒక టాటూ దీర్ఘ చతురస్ర ఆకారపు గుర్తు ఎడమచేవి పై ఒక నల్ల స్టాడ్ వేర్ మరియు మెడ పై ఒక లాకెట్ వెంకటేశ్వర స్వామి లాకెట్ మరోవైపు అమ్మవారు తో పసుపు మరియు ఎరుపు రంగు దారం మరియు నలుపు రంగు కార్గో ప్యాంటు ముదురు నీలం రంగు చౌక్కా తెల్ల రంగు లైన్ టీషర్ట్ ధరించిన వ్యక్తి హత్యకు గురయ్యాడని అతని స్వస్థలం ఎక్కడ ఎవరు ఎందుకు హత్య చేశారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తుపడితే షాద్ నగర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు..

## మొగల్తూరుహైవే పై రోడ్ ప్రమాదం

**ఏలూరు** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు హైవే పై రోడ్ ప్రమాదం జరిగింది. ఒక బోలెరో వ్యాన్ అదుపుతప్పి పంట బోదెలోబోల్తాపడింది. ఇద్దరు ఉపాధి హామీ కూలీలు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. ఘటనలో మరో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు.

## సారథి కళాకారులచే భూ భారతి...!
# పచ్చదనంపై...!! కళా ప్రదర్శన



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండలం లోని బొప్పాపూర్ గ్రామం బస్టాండ్ ఏరియా లో తెలంగాణ సాంస్కృతిక సారథి గడ్డం శ్రీనివాస్ కళా బృందంచే భూ భారతి, పచ్చదనం,పలు సామాజిక అంశాలపై కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పోర్టల్ పారదర్శకంగా, అక్రమాలకు ఏ విధమైన తావులేకుండా భూమి సమస్యలు శాశ్వత పరిష్కారం కొరకు ధరణి పోర్టల్ ఏర్పాటు చేయటం జరిగిందని, మానవ మనుగడకు మూలం చెట్లు.. పచ్చదనం ఎక్కడ ఉంటుందో అక్కడ ప్రజలు సుఖ సంతోషంగా ఉంటారని,ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ కవర్లను వాడకం ఆరోగ్యానికి హానికరమని,బట్ట సంచులు వాడుకొని ప్లాస్టిక్ మహమ్మారిని మన రాజన్న సిరిసిల్లా జిల్లా నుండి తరిమి వేయాలని,స్వచ్ఛత పాటించి ఈగలు దోమలు వ్యాప్తి చెందకుండా మన ఇంటి పరిసరాలన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని పలు అంశాలపై ఆటా పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ గడ్డం శ్రీనివాస్, కళాకారులు శ్రీరాముల రామచంద్రం, ఎడ్మల శ్రీదర్ రెడ్డి, గుగ్గిల్ల పర్శరాములు, వంతడుపుల గణేశ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్త్రీ శిశు సంరక్షణలో ఐసిడిఎస్
# సిబ్బంది సేవలు అభినందనీయం

### టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) రామాయంపేట గర్భిణీ స్త్రీల, శిశు సంరక్షణలో ఐసిడిఎస్ శాఖ సిబ్బంది సేవలు అభినందనీయమని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. బుధవారం రామాయంపేట పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జిల్లా స్త్రీ శిశు వృద్యాప్య మరియు వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సిడిపిఓ స్వరూప రాథోడ్ అధ్యక్షతన జరిగిన బేటి బచావో బేటి పడావో, పోషణ పక్వాడ మరియు ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్స్ కార్యక్రమానికి అతిథిగా హాజరై మాట్లాడారు. కడప గడపకు తిరిగి బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ వారి ఆరోగ్యాన్ని అంగన్వాడీ టీచర్ల ద్వారా ఐసిడిఎస్ సిబ్బంది సంరక్షిస్తున్నారన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలతో గర్భిణీలకు సామూహిక సీమంతాలు చేపడుతూ వారికి సమతుల్య ఆహారం తీసుకునే విధంగా అవగాహన పరుస్తూ గర్భస్థ శిశువులను బలిష్టం చేస్తూ సాధారణ ప్రసవాలు జరిగేలా సేవలందిస్తున్న అంగన్వాడీలు ధన్యులు అన్నారు. చిన్నారులను అంగన్వాడి కేంద్రాలలో చేర్పిస్తూ ఆటపాటలతో అలరిస్తూ వారిని విద్యను అభ్యసించే విధంగా తీర్చిదిద్దుతున్నారన్నారు, చిన్నారులు లాయర్లు, డాక్టర్లు, టీచర్లు, పట్టభద్రులుగా వేషాదరణ వేసి వేదికపై చేసిన పాత్రలు అదేవిధంగా భారతీయ సాంస్కృతికి అద్దం పట్టేలా చిన్నారులు చేసిన నృత్యాలు, లంబాడి వేషాదరణలో ఆటపాట అందరిని ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు గౌరవ అతిథిగా హాజరైన గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మినికే రాజ్ కుమార్, ఆర్డిఓ రమాదేవి, నర్సాపూర్ సిడిపిఓ హేమా భార్గవీ లతో కలిసి ఉత్తమ సేవలందించిన సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ఐసిడిఎస్ సిబ్బంది అందరికీ ప్రశంసా పత్రాలతో పాటు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట నర్సాపూర్ యూనిట్ల అధ్యక్షులు అనుముల ప్రభాకర్, శేషాచారి, తహసిల్దార్ రజనీకుమారి, ఎంపీడీవో సాజినుద్దీన్, డి సి హెచ్ ఎస్ మెడికల్ ఆఫీసర్ సుకేశిని, ఏవో రాజ నారాయణ, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు జంగం నగేష్, జిల్లాలోని ఐసిడిఎస్ సూపర్వైజర్లు, రామయంపేటకు సంబంధించిన ఐసీడీఎస్ ప్రాజెక్టు ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న సేవలో...తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర(ఐజేయు)అధ్యక్షులు విరాహత్ అలీ



దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు అద్దాల మండపంలో వేదోక్త ఆశీర్వచనం చేయగా ఆలయ ఈఓ వినోద్ రెడ్డి స్వామివారి లడ్డూ ప్రసాదాలు అందజేశారు. వారి వెంట స్థానిక జర్నలిస్టులు, ఆలయ ఏఈఓ లు బ్రహ్మన్న గారి శ్రీనివాస్,అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ ఇన్స్పెక్టర్ రాజేందర్, గొట్టం గిరి,తదితర ఆలయ సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కు శుభాకాంక్షలు తెలిపిన మనోహర్ రెడ్డి



వేములవాడ, (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి హైదరాబాద్ లో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికై, బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ దాసోజు శ్రవణ్ ను మర్యాద పూర్వకంగా కలిసి, నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడేందుకు భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యమకారుల,ఉద్యమ కళాకారుల సమస్యల పరిష్కార దిశగా ప్లీనరీని జయప్రదం చేయాలి

**- తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ : యెల్ల పోశెట్టి**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ ఉద్యమకారుల ఉద్యమ కళాకారుల పలు సమస్యల పరిష్కార దిశగా ఉద్యమ కారుల, ఉద్యమ కళాకారుల వివిధ విభాగాల రాష్ట్రస్థాయి ప్లీనరీ సమావేశాన్ని ఈనెల 21 (సోమవారం) న సికింద్రాబాద్, సీతాఫల్ మండి,జి.హెచ్.ఎం.సి ఫంక్షన్ హాల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి ప్లీనరీ సమావేశంలో 33 జిల్లాల ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులు అధికసంఖ్యలో హాజరై ప్లీనరీని జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, కళాతపస్వి యెల్ల పోశెట్టి పిలుపునిచ్చారు.

### నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు
# మద్దతు ధరకు కొనుగోలు

**తాలు లేకుండా శుభ్రపరిచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలి**

**మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారుబుధవారం శాసనసభ్యులు నియోజకవర్గ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శంకరంపేట గవలపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మెదక్ ఆర్డీవో రమాదేవి, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి 2024-25 వరి పంట కోనుగోలు నిమిత్తం ధాన్యము కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని. కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారుధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని ఆయన స్పష్టం చేశారు. నిబంధనల మేరకు రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని సూచించారు.రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిలుపు నిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని,నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూకేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2320 , సాధారణ రకానికి రూ.2300 నిర్ణయించినందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు పలువురి వినతులు అందజేత



పలమనేరు ( ప్రశ్న న్యూస్ ) తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు బాధితులు స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని కలిసి విన్నవించారు. తొలుత పలమనేరు ఫుట్ వేర్ అసోసియేషన్ సభ్యులు తమ సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పట్టణం నందు మొత్తం 42 దుకాణాలు ఉన్నాయని అయితే ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారుల వల్ల తమ తీవ్రంగా నష్టపోతున్నామని, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చేవారు ఫుట్ పాతులపై విక్రయాలు జరుగుతుండడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు. ఇప్పటికే ఆన్లైన్ బిజినెస్ ద్వారా తమ వ్యాపారాలు 50 శాతానికి పడిపోయాయని ఇతర ప్రాంతాల వారితో పూర్తిగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అధికారులతో చర్చించి పట్టణానికి దూరంగా వారు వ్యాపారాలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కార్పొరేషన్ రుణాలను అందించి తమను ఆదుకోవాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు జగా, జాకీర్ రాఘవేంద్ర, కాలేషా తదితరులున్నారు.

### వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి.

వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా చొరవ చూపాలని వీఆర్ఏల సంఘం నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. వీఆర్ఏల పై నిబంధనలకు విరుద్ధంగా మోపిన నైట్ డ్యూటీలు, ఇసుక,రైస్ మిల్లుల వద్ద డ్యూటీలు వెంటనే నిలిపివేయాలని కోరారు. తెలంగాణలో ఇస్తున్నట్లు వీఆర్ఏలు అందరికీ పేస్ కేల్ జీతాలు చెల్లించాలని, డీఏను జీవితంలో కలపాలన్నారు. గతంలో వైసిపి పాలనలో రికవరీ చేసిన డి ఏ నగదును తిరిగి చెల్లించాలని ఇంటర్మీడియట్ విద్యా అర్హతల ఆధారంగా ప్రమోషన్లు అమలు చేయాలనే డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వీఆర్ఏల సంఘ నాయకులుతో పాటు, కార్మిక సంఘ నాయకులు ఓబుల్ రాజు పాల్గొన్నారు.

## పాత పద్ధతి ముద్దు కొత్త పద్ధతి వద్దు డాక్యుమెంట్? రైటర్స్?



కీసర (ప్రశ్నన్యూస్) కీసర మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ ముందు డాక్యుమెంట్ రైటర్ల నిరసన దీక్ష. పాత పద్ధతి ముద్దు కొత్త పద్ధతి వద్దంటూ నినాదాలు. డాక్యుమెంట్ రైటర్ల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇక రిజిస్ట్రేషన్ పద్ధతిని మార్చి స్లాట్ బుకింగ్ సిస్టం ని ప్రవేశపెడుతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 144 సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న దాదాపు 30 వేల మంది డాక్యుమెంట్ రైటర్లు రోడ్డున పడతామని ఈ స్లాట్ బుకింగ్ పద్ధతిని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కీసర సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్లు ప్లకార్డ్ పట్టుకొని కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డాక్యుమెంట్ రైటర్లు 30 సంవత్సరాల నుంచి డాక్యుమెంట్ చేసుకుంటూ బతుకుతున్నామని మా పొట్ట కొట్టదని లైసెన్ సిస్టం ఏర్పాటు చేసి లైసెన్సులు ఇచ్చి డాక్యుమెంట్ చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. లేనిచో డాక్యుమెంట్ రైడర్లో గత ప్రభుత్వంలో చేసినట్టే మహా ధర్నాకు దిగి మా హక్కులని మేము సాధించుకుంటామని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి : కలెక్టర్ సంతోష్



గద్వాల( ప్రశ్న న్యూస్) జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఈవీఎం లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖిలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, సురేష్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ పార్వతీ సమేత సోమేశ్వర స్వామి యాగశాలను, ముఖద్వారాన్ని ప్రారంభించినవిప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



జుజ్జూరు (ప్రశ్న న్యూస్) కమనీయం కడు రమనీయం అతి శోభాయామనం శ్రీ పార్వతీ సమేత సోమేశ్వర స్వామి వారి దేవాలయం అని అన్నారు విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. జుజ్జూరు గ్రామంలో అత్యంత శోభాయ మానంగా శ్రీ పార్వతీ సమేత సోమేశ్వర స్వామి వారి దేవాలయం నందు నిర్మించినటువంటి కార్యాలయాన్ని,యాగశాల ,దేవాలయ ముఖ ద్వారాన్ని కూటమి నేతలు దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ జుజ్జూరు గ్రామంలోని గుట్టపై వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ సమేత సోమేశ్వర స్వామి వారి దేవాలయం అత్యంత ప్రాచీనమైన దేవాలయంగా ఉన్న దేవాలయాన్ని ఆధునికరించిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఇక్కడ స్వామి వారి పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరుగుతాయని చుట్టుపక్కల గ్రామాల వారందరూ స్వామివారిని దర్శించుకుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.

# శీతల పానియాలతో అనర్థాలెన్నో

## – కూల్ డ్రిక్స్ వాడడం వల్ల అనారోగ్య సమస్యలు

**"కూల్ డ్రింక్స్ ల్లో చక్కర పరిమాణం అధికంగా ఉండడం వల్ల టైప్ 2 మధుమేహం, స్థూలకాయం, గుండెజబ్బులు వచ్చే అవకాశం,కూల్ డ్రింక్స్ తో ఎండ నుండి ఉపశమనం పొందినను క్రమంగా అనారోగ్య సమస్యలు చుట్టుముడుతాయి"**





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎండ వేడిమి తట్టుకునేందుకు జనాలు కూల్ డ్రింక్స్ త్రాగుతు సేదతీరుతున్నారు. అయితే శీతల పానియాలను అధికంగా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నాను. వీటిలో అధికంగా చక్కెర ఉండటం వల్ల బరువు పెరగడం, టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బులు, దంతక్షయం వంటి సమస్యలు వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ముఖ్యంగా పిల్లలు, మహిళలు ఎక్కువగా వీటిని త్రాగడానికి ఆసక్తిని చూపుతారు. అయితే అవి తాగుతున్నప్పుడు హాయిగా, ఉల్లాసంగా ఉన్నప్పటికి ఈ పానీయాలు గొంతు దాటిన తర్వాత మీ శరీరంలో ఎన్నో మార్పులకు కారణం అవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారు.

### పార్టీలు - ఫంక్షన్లు

వేడుక ఏదైనను కచ్చితంగా కూల్ డ్రింక్స్ ఉండాల్సిందే. ఎండాకాలంలో చాలా ఇళ్లలో కూల్ డ్రింక్స్ ఏరులై పారుతాయి. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు వీటిని ఎంతో ఇష్టంగా తాగుతుంటారు. ఎండ తీవ్రత పెరిగే కొద్దీ ప్రజలు వేడి నుంచి ఉపశమనం పొందడానికి కూల్ డ్రింక్‌లను తాగడానికి ఆసక్తి చూపిస్తుంటారు. అయితే వీటిని అధికంగా తీసుకోవడం వల్ల రకరకాల అనారోగ్య సమస్యలు సోకే ప్రమాధం పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే కూల్ డ్రింక్ తాగడం వల్ల మన శరీరంలో ఎన్నో మార్పులు సంక్రమిస్తాయి. ముఖ్యంగా వాటిలో

### స్థూలకాయం - మధుమేహం

సాధారణంగా ఒక వ్యక్తి 330 మి.లీ ఉండే కూల్ డ్రింక్‌ను తాగినచో అతని శరీరంలోకి 37 గ్రాములు (10 టీస్పూన్లు) చక్కెర చేరుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సుల మేరకు ఒక వ్యక్తి ఆరోగ్యంగా ఉండటానికి రోజుకు 25 గ్రాముల చెక్కర (6 టీస్పూన్లు) కంటే ఎక్కువగా తీసుకోరాదని అంటున్నారు. నిజానికి ఉదయాన్నే తాగే కాఫీ, టీ మొదలు తినే తిండి, పండ్లు ద్వారా కావాల్సిన దానికన్నా చక్కర పరిమాణం కాస్త ఎక్కువే అందుతుంది. అలాంటిది కూల్ డ్రింక్స్ తీసుకుంటే రెట్టింపు స్థాయిలో చక్కర పరిమాణం మన శరీరంలోకి చేరుతుందని తెలియజేస్తున్నారు.

### పలు అనారోగ్య సమస్యలు

ఇలా దీర్ఘకాలింగా కూల్‌డ్రింక్స్ తాగడం వల్ల గుండెపోటు, అధిక రక్తపోటు, ఊబకాయం వంటి సమస్యలు తలెత్త వచ్చని హెచ్చరిస్తున్నారు. దాదాపు మనం తాగే అన్ని కూల్ డ్రింక్స్?లో పాస్ఫారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది వాటికి రుచిని, నిల్వ సామర్థ్యాన్ని పెంచుతుంది. కానీ దీనివల్ల ఎముకలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కూల్‌డ్రింక్ తాగిన 20 నిమిషాల తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు భారీగా పెరిగేలా చేస్తుంది.ఈ చక్కర పరిమాణం అంతా శరీరంలో కొవ్వుగా తయారవుతుంది

### డొపమైన్ ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం

కూల్‌డ్రింక్ తాగిన 40 నిమిషాల తర్వాత అందులో ఉండే కెఫిన్‌ను మన శరీరం గ్రహిస్తుంది. ఇది యువకులలో రక్తపోటు పెరిగేలా చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ కెఫిన్ మెదడులోని అడెనోసిన్ గ్రాహకాలను అడ్డుకుంటుందని, ఆ తర్వాత మరో ఐదు నిమిషాల తర్వాత బ్రెయిన్‌లో డోపమైన్ ఉత్పత్తి అవుతుందని అంటున్నారు. అయితే సాధారణంగా మనం ఆనందంగా ఉన్నప్పుడు ఉత్పత్తి అయ్యే ఒక న్యూరోట్రాన్స్మిటర్ ఇది. కానీ, కూల్ డ్రింక్ తాగడం వల్ల ఇది తాత్కాలికంగా కొంత ఎక్కువ ఉత్పత్తి అవుతుంది. అయితే, దీర్ఘకాలింగా కూల్ డ్రింక్‌లు తాగితే డొపమైన్ ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఎక్కువగా ఉంటుదని వైద్య నిపుణులు తెలియజేస్తున్నారు.
కూల్ డ్రింక్స్ అధికంగా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు సంక్రమిస్తాయి. వీటిలో అధిక చక్కెర ఉండటం వల్ల బరువు పెరగడం, టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బులు, దంతక్షయం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

### కూల్ డ్రింక్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలు

#### బరువు పెరగడం

కూల్ డ్రింక్స్ లో అధికంగా చక్కెర ఉండటం వల్ల బరువు పెరగడం, ఊబకాయం వచ్చే ప్రమాదం ఉంది.

#### టైప్ 2 డయాబెటిస్

కూల్ డ్రింక్స్ లోని అధిక చక్కెర రక్తంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతుంది, ఇది టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది.

#### గుండె జబ్బులు

కూల్ డ్రింక్స్ లోని అధిక చక్కెర గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది.

#### దంతక్షయం

కూల్ డ్రింక్స్ లోని ఆమ్లత దంతాల ఎనామిల్ పై ప్రభావం చూపుతుంది, ఇది దంతక్షయం, కవిటీస్ కి దారితీస్తుంది.

#### కాలేయ వ్యాధి

కూల్ డ్రింక్స్ లోని అధిక చక్కెర కాలేయ వ్యాధికి దారితీస్తుంది.

#### క్యాన్సర్

కొన్ని పరిశోధనల ప్రకారం, కూల్ డ్రింక్స్ లోని కొన్ని రసాయనాలతో క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి.

#### ఎముకల ఆరోగ్యం

కూల్ డ్రింక్స్ లోని ఫాస్ఫారస్ మరియు ఫ్లోరైడ్ ఎముకల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి.

#### జీర్ణక్రియ సమస్యలు

కూల్ డ్రింక్స్ లోని కృత్రిమ తీపి జీర్ణక్రియ సంబంధిత సమస్యలు తలెత్తించవచ్చు.

### కూల్ డ్రింక్స్ కి ప్రత్యామ్నాయాలు

నీరు తాగడం అనేది కూల్ డ్రింక్స్ కి ఉత్తమ ప్రత్యామ్నాయం, ఇది శరీరానికి హైడ్రేషన్ కల్పించడానికి సహాయ పడుతుంది.

#### పుచ్చకాయ, నిమ్మకాయ, పండ్ల జ్యూస్

పండ్ల జ్యూస్ లో సహజమైన చక్కెర ఉంటుంది, ఇది కూల్ డ్రింక్స్ కన్నా ఎన్నో రేట్లు ఆరోగ్యకరం.

#### పాలు

పాలు కూడా కూల్ డ్రింక్స్ కి ఒక మంచి ప్రత్యామ్నాయం, ఇది క్యాల్షియం, ప్రోటీన్లతో సమృద్ధమైన ఆరోగ్యకరమైన పానియం

# పార్టీ పరువును దిగజారుస్తున్నారా.?

## – బీఆర్ఎస్ నేతలు జనంలో పలుచన అవుతున్నారా?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ నేతలు ఇష్ట రాజ్యాంగ నోరు పారేసుకుంటున్నారు. వాళ్లు చేసే వ్యాఖ్యలతో ప్రజలలో పార్టీ పరువును దిగజారుస్తున్నారు. ప్రజల్లో మరింత పలుచన అవుతున్నారు. రాజకీయ విమర్శలు చేయడం వరకూ ఓకే కానీ, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని పడగొడతామని చేస్తున్న వ్యాఖ్యలు ఆ పార్టీని మరింత డ్యామేజీ చేస్తాయని చెప్పక తప్పదు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అప్పులు చేయడం మినహా ఏం చేసిందని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయలు దోచుకోవడం మినహాయించి పేద ప్రజలకు చేసిందేమీ లేదని కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. అలాంటి బీఆర్ఎస్ నేతలు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను కూలదోసేందుకు ప్రయత్నాలు చేయడం ఎంత వరకూ సబబని ప్రశ్నిస్తున్నారు.

### కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదట్లోనే..

గతంలోనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ పార్టీలోకి రావడానికి రెడీ గా ఉన్నారని, కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి నేతలు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో కాక పుట్టించాయి. కట్ చేస్తే బీఆర్ఎస్ కు చెందిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపునకు వెళ్లడం చూశాం. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే చేసిన ఈ వ్యాఖ్యలు ప్రజా తీర్పును అగౌరవపర్చే విధంగా ఉన్నాయి. అప్పట్లోనే అనేకమంది ఈ వ్యాఖ్యలను తప్పుపట్టారు. తాజాగా మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. అయితే ఆయన చేసిన వ్యాఖ్యలు రియల్టర్లకు, వ్యాపారులకు అండగా నిలిచేటట్లు ఉన్నాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

### రియల్టర్లు, బిల్డర్లు, వ్యాపారులు..

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేయాలని వ్యాపారులు, రియల్టర్లు కోరుకుంటున్నారని, అవసరమైతే ప్రభుత్వాన్ని కూల్చి వేయడానికి తాము ఆర్థిక సహకారం అందిస్తామని చెప్పారని కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మంట రేపుతున్నాయి. కేసీఆర్ ఆత్మగా భావించే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వంపై కుట్ర జరగుతుందనడానికి నిదర్శనమని అన్నారు. మంత్రి వర్గ విస్తరణ జరిగితే ప్రభుత్వం కుప్పకూలడం ఖాయమని మరో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కూడా వ్యాఖ్యానించారు. అంటే రియల్టర్లకు, వ్యాపారులకు ప్రభుత్వభూములను అప్పగించి వారి వద్ద నుంచి డబ్బులు దండుకోవడానికి బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.

### పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు..

దీంతో కొత్త ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలంటూ కాంగ్రెస్ నేతలు తొగుట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అయితే కాంగ్రెస్ నేతలు వరసపెట్టి కౌంటర్లు ఇవ్వడంతో పాటు ప్రజల్లో కూడా ఒకరకమైన కొత్త ప్రభాకర్ రెడ్డి మాట మార్చారు.

తనను అడ్డుకున్నా, తనపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని, అవసరమైతే లై డిటెక్టర్ పరీక్షలకు కూడా సిద్ధమని కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. తాను అన్న మాటలను వక్రీకరించి చెబుతున్నారని అన్న ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పాలన చూసి ప్రజలు విసుగు చెందుతున్నారని అన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో నిజానిజాలు ఎంత ఉన్నప్పటికీ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రజాతీర్పును పక్క దోవ పట్టించే విధంగా ఉన్నాయన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. ఇలాగే జరిగితే కారు గ్యారేజీకే పరిమితమవుతుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# స్మితా సబర్వాల్‌కు నోటీసులపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు

- స్మితా సబర్వాల్ పోస్టుపై చట్ట ప్రకారం వెళతామన్న మంత్రి
- సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తామన్న శ్రీధర్ బాబు
- రాష్ట బీజేపీ నేతలు ఇచ్చిన సమాచారంతో మోదీ మాట్లాడారన్న మంత్రి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్టప్రకారం తాము ముందుకు వెళతామని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఫొటోను షేర్ చేసినందుకు పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేయడంపై ఆయన ఈ విధంగా స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని మంత్రి తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసిందని గుర్తు చేశారు. నకిలీ వీడియోలు, ఫొటోలు అన్ని వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భూముల విషయం కోర్టు పరిధిలో ఉన్నందున దీనిపై ఏమీ మాట్లాడలేమని పేర్కొన్నారు. నెమళ్లు జనావాసాల్లోకి రావడం సహజమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ నేతలు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే కంచ గచ్చిబౌలి భూములపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. తమది కూలగొడితే కూలిపోయే ప్రభుత్వం కాదని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర పన్నుతున్నట్లుగా భావిస్తున్నామని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

# గద్దర్ అవార్డుల జ్యూరీ చైర్మన్‌గా జయసుధ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలుగు సినిమా రంగాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ కమిటీకి చైర్మన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు. మొత్తం 15 మంది సభ్యులతో జ్యూరీ కమిటీ ఏర్పాటైంది. సినిమా అవార్డుల కోసం దరఖాస్తు చేసిన నామినేషన్లను ఈ నెల 21 నుంచి జ్యూరీ పరిశీలిస్తుంది. జయసుధ, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్‌తో ఎఫ్‌డీసీ చైర్మన్, నిర్మాత దిల్ రాజు సమావేశం అయ్యారు. నామినేషన్ల ఎంపిక ప్రక్రియను ఎలాంటి వివాదాలు లేకుండా పూర్తి చేయాలని కోరారు. 14 ఏళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం చలన చిత్ర అవార్డులను ఇస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డులకు ఇంతటి స్పందన రాలేదన్నారు దిల్ రాజు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల కోసం అన్ని విభాగాల్లో 1248 నామినేషన్లు వచ్చాయి. వ్యక్తిగత కేటగిరీలో 1172, ఫీచర్ ఫిల్మ్, చిల్డ్రన్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు లాంటి కేటగిరిల్లో 76 అప్లికేషన్లు వచ్చాయి.

# అన్ని దేవాలయాల సేవలు డిజిటలైజేషన్: మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లోని సేవలను డిజిటలైజ్ చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో బుధవారం సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో రివ్యూ సమావేశం నిర్వహించారు. దేవాదాయ శాఖలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. దేవాదాయ శాఖ భూములు న్యాయ సంబంధిత వివాదాల్లో ఉన్న వాటి వివరాలు మంత్రి అడగ్గా... ఎండోమెంట్ శాఖ ఉన్నతాధికారులు వివరాలు అందజేశారు. కోర్టు కేసుల్లో ఉన్నవాటికి పరిష్కారం దిశగా ముందుకు వెళ్ళాలని మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. దీనికి సంబంధించిన అంశంపై ప్రత్యేక మీటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. టెక్నాలీ ఉపయోగించుకొని దేవాలయాల్లో సేవలను పారదర్శకంగా నిర్వహించవచ్చన్న దానిపై కసరత్తు చేయాలని ఆదేశం ఇచ్చారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కమిషనర్ శ్రీధర్, అడిషనల్ కృష్ణవేణి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588